# ప్రజాక్షేత్రం

PRAJA KSHETRAM

prajakshetram.in



అతి కొద్ది కాలంలోనే ఆదరణ పొందిన 'ప్రజాక్షేత్రం'
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని మండలాల వారిగా
నియోజకవర్గాల వారిగా, జిల్లాల వారిగా

రిపోర్టర్లు కావలెను

అనుభవం గలవారికి ప్రాధాన్యం ఇవ్వబడును

ప్రజాక్షేత్రం

కాల్ : 9177920459



సంపుటి - 01 | సంచిక - 253 | హైదరాబాద్ | సోమవారం | 27- 01 -2025 | పేజీలు - 6 | వెల.4/-


## హుస్సేన్ సాగర్‌లో
# అగ్నిప్రమాదం

- భారత మాతకు మహా హారతి కార్యక్రమంలో అపశ్రుతి
- బాణసంచా పేలడంతో పడవలకు మంటలు.. ముగ్గురికి గాయాలు



**హైదరాబాద్ జనవరి 26(ప్రజాక్షేత్రం):**

హైదరాబాదులోని హుస్సేన్ సాగర్‌లో అగ్నిప్రమాదం సంభవించింది. బాణసంచా పేలడంతో రెండు పడవల్లో మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంలో ముగ్గురికి గాయాలయ్యాయి. నలుగురు సురక్షితంగా బయటపడ్డారు. ఇవాళ రిపబ్లిక్ డే సందర్భంగా భారత మాతకు మహా హారతి పేరిట హుస్సేన్ సాగర్‌లో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో పాటు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, ఇతర ప్రముఖులు కూడా హాజరయ్యారు. ఈ కార్యక్రమం లో భాగంగా... హుస్సేన్ సాగర్ మధ్యలో నీటి మీద బాణసంచాతో ఓ ప్రదర్శన నిర్వహించాలని భావించారు. రెండు బోట్లలో పెద్ద ఎత్తున బాణసంచా ఉంచి హుస్సేన్ సాగర్ మధ్యకు తరలించారు. అయితే, బాణసంచా కాల్చే సమయంలో అగ్నిప్రమాదం జరిగింది. రెండు పడవలు మంటల్లో చిక్కుకున్నాయి. ఆ సమయంలో పడవల్లో ఏడుగురు ఉన్నారు. రెండు పడవల్లో ఒక బోటు పూర్తిగా దగ్ధమైనట్టు తెలుస్తోంది

# రాష్ట్రాలపై కేంద్రం దండయాత్ర మంచిది కాదు

- అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన సీఎం రేవంత్
- ప్రొఫెసర్ల వయోపరిమితి 65కు పెంచే ఆలోచన

**హైదరాబాద్ జనవరి 26(ప్రజాక్షేత్రం):**

జూబ్లీహిల్స్ లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్శిటీలో అంబేద్కర్ విగ్రహావిష్కరణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడుతూ... వర్సిటీల వీసీలుగా అన్ని సామాజిక వర్గాల నుంచి ఉండాలని నిర్ణయించామని పేర్కొన్నారు. తెలంగాణ సమాజానికి కావాల్సిన చికిత్స బాధ్యత వీసీలపై పెడుతున్నామని వెల్లడించారు. వర్సిటీల్లో ఉన్న ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని వీసీలను ఆదేశించారు. ప్రణాళికాబద్ధంగా వర్సిటీలు ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు. వర్సిటీల ప్రణాళికలను అమలు చేసే బాధ్యత తనదని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. వీసీల నియామకం యూజీసీ ద్వారా చేపట్టే ప్రయత్నం జరుగుతోందని రేవంత్ రెడ్డి సూచించారు. యూజీసీ ద్వారా కేంద్ర ప్రభుత్వ పెత్తనం చేసే ప్రయత్నం మంచిది మిగతా 2లో...



## ప్రతి నిరుపేద కుటుంబానికి సంక్షేమం అందుతుంది

- రంగారెడ్డి కలెక్టర్ సి.నారాయణరెడ్డి



**రంగారెడ్డి బ్యూరో(ప్రజాక్షేత్రం):**

జిల్లాలోని ప్రతి నిరుపేద కుటుంబానికి సంక్షేమం అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని రంగారెడ్డి కలెక్టర్ సి.నారాయణరెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా సమీకృత కార్యాలయ సముదాయంలో 76వ జాతీయ దినోత్సవ కార్యక్రమంలో కలెక్టర్ నారాయణరెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అంతకముందు పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం రంగారెడ్డి జిల్లాలో మిగతా 2లో...




- రాష్ట్రంలో ముగిసిన మున్సిపాలిటీల పదవీ కాలం..
- స్థానిక సంస్థల ఎన్నికల వరకు వీరికి బాధ్యత..

**హైదరాబాద్ జనవరి 26(ప్రజాక్షేత్రం):**

తెలంగాణలోని అన్ని మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీల పాలక మండళ్ల పదవీ కాలం జనవరి 26తో ముగిసింది. దీంతో.. ఆయా కార్పొరేషన్లు, మున్సిపాలిటీలకు ప్రత్యేక అధికారుల్ని నియమిస్తు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో.. జనవరి 27 నుంచి వీటిలో ప్రత్యేక అధికారుల పరిపాలనలోకి వెళ్లనున్నాయి. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కమిషనర్ అండ్ డైరెక్టర్ విడుదల చేసిన ప్రభుత్వ ఉత్తర్వుల్లో ఈ వివరాల్ని వెల్లడించింది. దీని ప్రకారం..2020లో రాష్ట్రవ్యాప్తంగా మున్సిపాలిటీలకు స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించారు. వాటి పదవీ కాలమైన ఐదేళ్లు పూర్తయ్యింది. వాస్తవానికి ఐదేళ్ల పదవీ కాలం ముగియడానికి ముందే స్థానిక సంస్థల ఎన్నికల్ని నిర్వహించి, నూతన పాలక వర్గాలను ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. కానీ వివిధ కారణాలతో ప్రభుత్వ ఇప్పటి వరకు స్థానిక సంస్థలకు మిగతా 2లో...

## జనసేన పార్టీ శ్రేణులకు పవన్ కల్యాణ్ కీలక సందేశం

- జనసైనికులకు, వీరమహిళలకు పవన్ బహిరంగ లేఖ
- అనవసర వివాదాల జోలికి వెళ్లవద్దని సూచన
- తాను ఏ రోజూ పదవుల కోసం రాజకీయాలు చేయలేదని స్పష్టీకరణ

**అమరావతి జనవరి 26(ప్రజాక్షేత్రం):**

జనసేన పార్టీ అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తన పార్టీ శ్రేణులకు కీలక సందేశం అందించారు. ప్రియమైన జనసైనికులకు, వీరమహిళలకు, జనసేన నాయకులకు నా హృదయపూర్వక నమస్కారం... అంటూ బహిరంగ లేఖ రాశారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో జనసేన-టీడీపీ-బీజేపీలతో కూడిన ఎన్డీయే కూటమి సాధించిన అద్వితీయ ఘనవిజయం చారిత్రాత్మకం అని పేర్కొన్నారు. గత ఐదేళ్లుగా వైసీపీ సాగించిన నిరంకుశ పాలనపై, పాలకుల అవినీతిపై, సంఘ విద్రోహ చర్యలపై, చట్టసభల్లో వారు చేసిన జుగుప్సాకర వ్యవహార శైలిపై, శాంతిభద్రత వైఫల్యాలపై ప్రజలు విసుగుచెందారని పవన్ పేర్కొన్నారు. "అభివృద్ధికి తావులేకుండా చేసి, రాష్ట్రాన్ని అప్పుల ఆంధ్రప్రదేశ్ గా మార్చడంతో... ప్రజలు అనుభవం కలిగిన, భావితరాల భవిష్యత్ గురించి ఆలోచించే నేతల కూడిన కూటమిపై నమ్మకం ఉంచారు. దాని ఫలితమే 94 శాతం విజయంతో 175కి 164 స్థానాలను ఎన్డీయే కూటమికి లభించాయి. అదే సమయంలో... జనసేన పార్టీ 100 శాతం స్ట్రయిక్ రేట్ తో... పోటీ చేసిన మిగతా 2లో...






- పల్లెల్లో పొలిటికల్ వైబ్రేషన్స్
- ఫిబ్రవరిలో 3 దశల్లో పంచాయతీ ఎన్నికలు
- స్థానిక కోటా 42% ఇస్తామని కాంగ్రెస్ హామీ
- కోటా 50 శాతానికి మించితే ఏం చేయాలి?
- స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ వ్యూహం ఇదే..!

**హైదరాబాద్ జనవరి 26(ప్రజాక్షేత్రం):**

లోకల్ ఫైటింగ్‌కు టైమ్ దగ్గరపడుతోంది. గ్రామంలో సంగ్రామానికి సమయం ఆసన్నమైంది. రణమే మిగిలింది. అవును ఇప్పుడు తెలంగాణలో పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల చుట్టూ రాజకీయం వేడెక్కుతోంది. ఇప్పటికే గ్రామపంచాయతీలు స్పెషల్ ఆఫీసర్ల పాలనలో సాగుతున్నాయి. అటు 26 జనవరితో మున్సిపాలిటీల టర్మ్ కూడా ముగియనుండడంతో వచ్చే రెండు నెలలు స్థానిక సమరంతో పల్లెల్లో ఎండలతో మిగతా 2లో...

## ప్రతి నిరుపేద కుటుంబానికి
# సంక్షేమం అందుతుంది

మెదటిపేజీ తరువాయి

అమలు అవుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు సాధించిన విజయాలను ప్రసంగించారు. ప్రజాపాలన, గ్రామ సభ, వార్డు సభల ద్వారా సంక్షేమ పథకాలకు దరఖాస్తులు స్వీకరించామని కలెక్టర్ తెలిపారు. ప్రజా అభిప్రాయాలకు అనుగుణంగానే సంక్షేమ పథకాలను అమలు చేసే ప్రక్రియను ప్రభుత్వం చేపడుతుందని వెల్లడించారు. రంగారెడ్డి జిల్లాలో గ్రేటర్ హైదరాబాద్ ప్రాంతం మినహా 5లక్షల 62వేల 598 కుటుంబాల సమగ్ర సర్వే ఎన్యూమనేటర్లు, సూపర్‌వైజర్లతో నిర్వహించినట్లు స్పష్టం చేశారు. జిల్లాలో ప్రజాపాలన, మీసేవ, గ్రామ, వార్డు సభల ద్వారా రేషన్ కార్డుల కోసం 2,60,372 దరఖాస్తులు స్వీకరించినట్లు కలెక్టర్ తెలిపారు. రేషన్ కార్డు ప్రక్రియ నిరంతరం సాగుతుందని, దరఖాస్తుల్లో అర్హులను గుర్తించి పంపిణీ చేస్తామన్నారు.

ప్రజాపాలన కార్యక్రమం ద్వారా జిల్లాలో 3,75,013 మంది ఇందిరమ్మ ఇండ్లకు దరఖాస్తు చేసుకున్నారు. ఇందులో ఖాళీ స్థలమున్న పేదలకు మొదటి విడుతలో మంజూరు చేస్తామని కలెక్టర్ తెలిపారు. మహాలక్ష్మి పథకం ద్వారా ఇప్పటి వరకు జిల్లాలో 24కోట్ల 16లక్షల జీరో టికెట్లు ఇవ్వడంతో 910కోట్ల 12లక్షల మహిళాల ప్రయాణ చార్జీలను ప్రభుత్వం ఆదా చేసిందని తెలిపారు. అదేవిధంగా రూ.500ల సబ్సిడీ పథకం ద్వారా జిల్లాలో 2లక్షల 32వేల 405 మంది లబ్ధిదారులకు రూ.15 కోట్ల 34 లక్షల 3వేల866 లు వారి ఖాతాల్లో ప్రభుత్వం జమ చేసిందని వివరించారు.

గృహ జ్యోతి పథకంలో భాగంగా 200 యూనిట్లు లోపు విద్యుత్ ఉపయోగించే 3లక్షల 11వేల 459 కుటుంబాలకు ప్రతి నెల జిల్లాలో జీరో బిల్లు ఇస్తుందని, ప్రభుత్వం రూ.11 కోట్ల 2లక్షల సబ్సీడిని చెల్లిస్తుందని తెలిపారు. రంగారెడ్డి జిల్లాలో లక్ష268 మంది రైతులకు రూ.769 కోట్ల 53 లక్షల 60వేల 164 లను రుణమాఫీ చేసి చరిత్ర సృష్టించిందని కలెక్టర్ తెలిపారు.

రైతు భరోసా, ఆత్మీయ భరోసా పథకం నగదు లబ్ధిదారుల ఖాతాల్లో ఆదివారం అర్ధరాత్రి నుంచి జమ అవుతుందని తెలిపారు. అనంతరం స్వాతంత్ర్య సమర యోధులు ఎం.రాంరెడ్డిని కలెక్టర్ సత్కారం చేశారు. గ్రామీణాభివృద్ధి, విద్యాశాఖ, రవాణా, వైద్య ఆరోగ్య శాఖలకు సంబంధించిన శకటాల ప్రదర్శన నిర్వహించడం జరిగింది. గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్, మహేశ్వరం, గిరిజన సంక్షేమ రెసిడెన్షియల్ స్కూల్, ఇబ్రహీంపట్నం, కేజీవీబీ, మహాత్మాగాంధీ జ్యోతిబా పులే స్కూల్, ఢిల్లీ పబ్లిక్ స్కూల్, నాదర్ గుల్, జిల్లా పరిషత్ హై స్కూల్, తుక్కుగూడ, తెలంగాణ మైనార్టీ హై స్కూల్ చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను అలరింపజేశాయి. ఎద నిండా దేశభక్తి భావాన్ని నింపుకుని తమ ప్రదర్శనలతో గణతంత్ర దినోత్సవ వేడుకలకు వన్నెలద్దారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్, జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, మహేశ్వరం డి.సి.పి సునీత రెడ్డి, ఆర్డీఓలు, జిల్లా అధికారులు, సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ సంగ్రామం

మెదటిపేజీ తరువాయి

పాటే పొలిటికల్ హీట్ పెరగడం ఖాయంగానే కనిపిస్తోంది.

### పంచాయతీ ఎన్నికలపై ప్రభుత్వం నజర్

అన్ని ఎన్నికలు ఒకెత్తు.. స్థానిక ఎన్నికలు మరో ఎత్తు అన్నట్లుగా సాగుతుంటాయి. ఆ స్థాయిలో విలేజ్ లో పాలిటిక్స్ నడుస్తుంటాయి. కొన్ని చోట్ల సర్పంచ్ ఎన్నికలు ఏకగ్రీవం అవుతుంటాయి. ఇంకొన్ని చోట్ల హోరాహోరీ పోరు నడుస్తుంటుంది. పంచాయతీ ఎన్నికలు పార్టీ గుర్తులపై జరగకపోయినా పార్టీల సానుభూతి పరుల చుట్టూ ఓట్ల మ్యాటర్ నడుస్తుంటుంది. చెప్పాలంటే ఊరు ఊరంతా ఓ పొలిటికల్ వైబ్రేషన్ నడుస్తుంటుంది.

### పల్లెల్లో పొలిటికల్ వైబ్రేషన్స్

ఆ వైబ్రేషన్ షురూ అయ్యే టైమ్ రానే వచ్చింది. తెలంగాణలో ఇప్పుడు స్థానిక సమరానికి సమయం ఆసన్నమవుతోంది. ఇప్పటికే స్పెషల్ ఆఫీసర్ల పాలనలో ఉన్న గ్రామ పంచాయతీల్లో ఎన్నికల నగారా మోగబోతోంది. అటు మున్సిపల్ సమరానికి కూడా సమయం వచ్చేసింది. ఈనెల 26తో మున్సిపాలిటీల గడువు కూడా ముగియబోతోంది. దీంతో రెండూ ఒకేసారి జరుగుతాయన్న సమాచారంతో అటు గ్రామాలు, ఇటు పట్టణాల్లో పొలిటికల్ పార్టీలు స్పీడ్ పెంచుతున్నాయి.

### ఫిబ్రవరిలో 3 దశల్లో పంచాయతీ ఎన్నికలు

పంచాయతీ ఎన్నికల కోసమే తెలంగాణ క్యాబినెట్ ప్రత్యేకంగా భేటీ అవబోతోంది. ఆ లెక్కన గ్రీన్ సిగ్నల్ ఇచ్చేందుకే రంగం సిద్ధమవుతోందన్న చర్చ జరుగుతోంది. ఫిబ్రవరిలో 3 దశల్లో పంచాయతీ ఎన్నికలు నిర్వహించేందుకు సిద్ధమవుతున్నట్లుగా తెలుస్తోంది. ఇటీవలే ప్రభుత్వం చేసిన కులగణన వివరాలు బీసీ డెడికేటెడ్? కమిషన్ ?కు చేరడంతో ఈనెలాఖరుకు సర్కారుకు రిపోర్టు ఇవ్వనుంది. ఆ ప్రకారం బీసీ రిజర్వేషన్లపై సర్కారు ప్రకటన చేయగానే పంచాయతీ ఎన్నికల ప్రక్రియ షురూ అవబోతోంది. పంచాయతీల పదవీకాలం గతేడాది ఫిబ్రవరిలోనే ముగిసింది. అయితే బీసీ రిజర్వేషన్లపై నిర్ణయం పెండింగ్ ?లో ఉండడం వల్లే ఎన్నికలు లేటవుతూ వచ్చాయి. దీనిపై ఏదో ఒకటి డిసైడ్ చేసేందుకు రంగం సిద్ధం చేస్తున్నారు.

### పంచాయతీ ఎన్నికల్లో హిట్ కొట్టేలా కాంగ్రెస్ వ్యూహాలు

సో పంచాయతీ ఎన్నికల్లో హిట్ కొట్టేందుకు కాంగ్రెస్ పార్టీ అన్ని అస్త్రాలు రెడీ చేసుకుంటోంది. తాజాగా గ్రామసభలు నిర్వహిస్తోంది. జనవరి 26 నుంచి 4 కొత్త స్కీములు ఇచ్చేందుకు అంతా రెడీ చేసింది. రైతు భరోసా ఎకరానికి 6 వేలు, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు మంజూరు చేస్తున్నారు. గ్రామాల్లో పరిస్థితులను తమకు అనుకూలంగా మార్చుకునే క్రమంలో కాంగ్రెస్ భారీ ముందడుగు వేసింది. పంచాయతీ సహా లోకల్ బాడీ ఎన్నికలు పార్టీ గుర్తుపై జరగనప్పటికీ పార్టీ మద్దతు దారులే కీలకంగా ఉంటారు. సో అన్ని రకాల అస్త్రాలతో ఎన్నికలకు రంగం సిద్ధం చేస్తున్న పరిస్థితి.

### స్థానిక కోటా 42% ఇస్తామని కాంగ్రెస్ హామీ

నిజానికి పంచాయతీల్లో ఎప్పుడో సర్పంచ్ ఎన్నికలు జరగాల్సి ఉంది. అయితే కాంగ్రెస్ ఎన్నికలకు ముందు బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని ప్రకటించింది. ఆ ప్రకారం హామీ నెరవేర్చాలనుకుంటోంది. అందుకోసమే కులగణన సర్వే చేపట్టింది. ఇది 98 శాతం పూర్తయిందంటున్నారు. మరోవైపు బీసీ డెడికేటెడ్ కమిషన్ కూడా ఏర్పాటైంది. ఆ కమిషన్ కూడా రిపోర్ట్ ఇచ్చేందుకు సిద్ధమవుతోంది. ఈ క్రమంలో కులగణన సర్వే ప్రాథమిక వివరాల ప్రకారం 50 శాతం కంటే ఎక్కువ బీసీలు ఉన్నట్లు చెబుతున్నారు. ఆ ప్రకారం 42 శాతం బీసీ రిజర్వేషన్లు స్థానిక ఎన్నికల్లో అమలు చేస్తే మొత్తం రిజర్వేషన్లు 68 శాతానికి చేరుతాయి. అంత కాకపోయినా 33 శాతం పెంచినా 50 శాతం లిమిట్ దాటుతుంది.

### కోటా 50 శాతానికి మించితే ఏం చేయాలి?

సుప్రీం తీర్పు ప్రకారం కోటా 50 శాతం దాటొద్దు. అయితే హైకోర్టు ఉత్తర్వులతోనే డెడికేటెడ్? కమిషన్ ఏర్పాటు చేసి.. సైంటిఫిక్ పద్ధతిలో బీసీ రిజర్వేషన్ల పెంపుపై నిర్ణయం తీసుకుంటున్నందున కోర్టులు అడ్డుకోవనే ఆశతో ఉన్నారు. ఒకవేళ కోర్టుల్లో స్టే వస్తే పరిస్థితి మొదటికే వస్తుంది. స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్ల పెంపుపై డెడికేటెడ్? కమిషన్ ఇచ్చే నివేదికను అసెంబ్లీలో చర్చించి.. తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని ఆలోచన కూడా ఉంది. రాజ్యాంగం రూల్స్ ప్రకారం కోటా ఇవ్వలేకపోతే కాంగ్రెస్ పార్టీ తరపున బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ప్రకటించి సర్పంచ్ ఎన్నికలకు వెళ్లే అవకాశాన్ని కూడా పరిశీలిస్తున్నారు.

### మార్చి నుంచి ఇంటర్, టెన్త్ పరీక్షలు

పరిస్థితి ఎలా ఉందంటే స్థానిక సంస్థల ఎన్నికల్లో కోటా హామీ నిలబెట్టుకోవాలని విపక్షాలు డిమాండ్ చేసే అవకాశం ఉంది. సో లెక్కలు పక్కాగా ఉన్నా ఎవరైనా బీసీగణన సరిగా జరగలేదని చెప్పి కోర్టుల్లో కేసులు వేసే అవకాశం ఉంటుంది. సో పొలిటికల్ గా మ్యాటర్ ఎలా ఉన్నా పంచాయతీ ఎన్నికలైతే పెట్టాల్సిన పరిస్థితి. ఒకవేళ ఫిబ్రవరిలో ఎన్నికలు నిర్వహించాల్సి వస్తే వారం, పది రోజుల్లోనే కసరత్తును పూర్తి చేసి 20 రోజుల్లో ఎన్నికల ప్రక్రియను ముగించాలని ప్రభుత్వం భావిస్తోంది. మార్చి 5వ తేదీ నుంచి ఇంటర్? ఎగ్జామ్స్, ఆ తర్వాత టెన్త్ పరీక్షలు ఉండనున్నాయి. దీంతో ఎన్నికల నిర్వహణకు ఇబ్బంది అవుతుంది.

### ఈనెల 26తో 129 మున్సిపాలిటీల టర్మ్ పూర్తి

తెలంగాణలో 141 మున్సిపాలిటీలు, 13 కార్పొరేషన్లు ఉన్నాయి. ఇటీవలే కొత్తగా 12 మున్సిపాలిటీలను, మహబూబ్ నగర్, మంచిర్యాల కార్పొరేషన్లను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఇందులో 129 మున్సిపాలిటీల టర్మ్ ఈనెల 26తో ముగియనుంది. మరో 7 మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల టర్మ్ ఈ ఏడాది మే వరకు ఉంది. జీహెచ్ఎంసీ టర్మ్ వచ్చే ఫిబ్రవరి వరకు ఉన్నప్పటికీ ఈ ఏడాది డిసెంబర్ లేదా వచ్చే ఏడాది జనవరిలో ఎన్నికలు నిర్వహించే చాన్స్ ఉంది. సో ఏ రకంగా చూసినా %+ఎవీజ% నుంచి స్థానిక సమరం దాకా మ్యాటర్ హీటెక్కడం ఖాయంగా కనిపిస్తోంది.

### 12 మున్సిపాలిటీలు, 2 కొత్త కార్పొరేషన్ల ఏర్పాటు

ప్రభుత్వం ఇటీవల 12 మున్సిపాలిటీలు, 2 కార్పొరేషన్ల ఏర్పాటుతో పాటు కరీంనగర్ కార్పొరేషన్ పరిధి పెంచింది. ఈ మేరకు అసెంబ్లీలో ప్రకటన కూడా చేసింది. 12 మున్సిపాలిటీల్లో కోహీర్, గుమ్మడిదల, గడ్డ పోతారం, ఇస్నాపూర్, చేవేళ్ల, మోయినాబాద్, మద్దూర్, దేవరకద్ర, కేసముద్రం, స్టేషన్ ఘన్ పూర్, అశ్వారావుపేట, ఏదులాపురం ఉన్నాయి. వీటిలో జనాభా, ఓటర్ల ప్రకారం డివిజన్ల ఏర్పాటుపై అధికారులు కసరత్తు మొదలు పెట్టేశారు. నెలరోజుల్లో ఈ ప్రాసెస్ జరుగుతుందంటున్నారు. మరో వైపు హైదరాబాద్ శివారులో ఉన్న 58 గ్రామ పంచాయతీలను సైతం శివారు మున్సిపాలిటీల్లో సర్కారు విలీనం చేసింది. ఇక్కడ కూడా వార్డుల విభజన సాగుతోంది. ఇవన్నీ త్వరలోనే కొలిక్కి రానుండగా, పంచాయతీల వెంటే మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు ఎలాంటి సమస్య ఉండదనే అభిప్రాయం ఉంది.

### కొన్ని మున్సిపాలిటీలను జీహెచ్ఎంసీలో కలుపుతారా?

గడువు ముగిసిన స్థానిక సంస్థలకు ఆరు నెలల్లో ఎన్నికలు నిర్వహించాల్సి ఉంటుంది. వీటికి ఎన్నికలు నిర్వహించకుండా.. జీహెచ్ఎంసీలో విలీనం చేయడానికి, అనంతరం పరిపాలన సౌలభ్యం కోసం విడగొట్టడానికి ఉన్న సాధ్యాసాధ్యాలను స్టడీ చేసేందుకు ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయనున్నారు. కమిటీ ఏర్పాటు చేస్తే ఈ మున్సిపాలిటీలకు గడువు లోపు ఎన్నికలపై న్యాయవివాదాలు తప్పుతాయంటున్నారు. సో స్థానిక సంస్థల ఎన్నికలు పెట్టాలంటే సవాలక్ష సవాళ్లు చుట్టుముడుతున్నాయి. ఇవి ఒక పట్టాన వీడే అవకాశాలు కూడా కనిపించడం లేదు. అయితే ఎన్నికలను మరింత ఆపే అవకాశాలు కూడా లేవు. అలా చేస్తే కేంద్రం నుంచి పంచాయతీలకు వచ్చే గ్రాంట్లు, నిధులు ఆగిపోతాయి.

### కేసీఆర్ ఫాంహౌజ్ దాటి బయటికొస్తారని నేతల ఆశలు

సో స్థానిక సంస్థల ఎన్నికలు అంటే సహజంగా ఏ పార్టీ అధికారంలో ఉంటే అటువైపే ఎడ్జ్ ఉంటుంది. ఎందుకంటే నిధులు, పథకాలు, కార్యక్రమాలు, పనులు సాఫీగా జరుగుతాయన్న ఉద్దేశం జనంలో కూడా ఉంటుంది. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో స్థానిక సంస్థలు చాలా వరకు అవిశ్వాస తీర్మానాలతో హస్త వశమయ్యాయి. ఆఖరికి %+ఎవీజ% మేయర్ కూడా కాంగ్రెస్ లో చేరారు. ఇక వచ్చే స్థానిక ఎన్నికల్లోనూ పాగా వేసేందుకు కాంగ్రెస్ అన్ని అస్త్రాలు రెడీ చేసుకుంటోంది. అటు బీఆర్ఎస్ కూడా యాక్టివేట్ అవుతోంది. జనంలో ఉండేందుకు ప్రయత్నాలన్నీ చేస్తున్నారు. అయితే బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మాత్రం ఫాంహౌజ్ నుంచి బయటకు రాకపోవడం ఆ పార్టీకి పెద్ద మైనస్ గా మారుతోంది. ఓడిస్తే రెస్ట్ తీసుకుంటం అని గతంలో అసెంబ్లీ ప్రచారాల సమయంలో చెప్పినట్లుగానే ఫాంహౌజ్ కే పరిమితమయ్యారా అన్న చర్చ జనంలో జరుగుతోంది.

### లోక్ సభ ఎన్నికల్లో ఒక్కసీటు కూడా గెలవని బీఆర్ఎస్

మొన్నటికి మొన్న లోక్ సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఒక్క స్థానం కూడా గెలవలేకపోయింది. దీంతో స్థానిక ఎన్నికలను ఆ పార్టీ సీరియస్ గా తీసుకుంటోంది. అయితే విపక్షంలో ఉండడంతో మ్యాటర్ ఎంత వరకు కలిసి వస్తుందన్న లెక్కలు వేసుకుంటున్నారు. మరోవైపు గ్రౌండ్ లో పరిస్థితులను తమవైపు తిప్పుకునేందుకు ఎంత ప్రయత్నం చేస్తున్నా పరిస్థితులు అనుకూలంగా కనిపించడం లేదన్న టాక్ నడుస్తోంది.

### గ్రౌండ్ లో బీజేపీ ప్రభావం చూపుతుందా?

దీంతో బీఆర్ఎస్ ఆశలన్నీ కేసీఆర్ పైనే ఉన్నాయి. ఆయన ఫాంహౌజ్ నుంచి బయటికొస్తే పరిస్థితిలో ఏమైనా మార్పు ఉండే అవకాశాలున్నాయని లెక్కలు వేసుకుంటున్నారు. అటు బీజేపీ గ్రౌండ్ లో ఏ మేరకు ప్రభావం చూపుతుందన్న చర్చ జరుగుతోంది. పార్టీకి కొత్త అధ్యక్షుడు వస్తాడని చెబుతున్నా ఇంకా ఫైనలైజ్ కావడం లేదు. నేతలంతా ఒక్కతాటిపైకి వస్తారా లేదా అన్నది కూడా ఎన్నికల్లో కీలకం కాబోతోంది.

## ప్రజా గాయకుడు గద్దర్ విగ్రహావిష్కరణ

**భీంగల్ జనవరి : 26(ప్రజాక్షేత్రం) :**



భీంగల్ మండలంలోని గోన్ గొప్పుల గ్రామంలో ప్రజా యుద్ధ నౌక గద్దర్ నూతన విగ్రహావిష్కరణ కార్యక్ర మంలో బాల్కొండ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ పాల్గొని నూతన విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడు తూ బాల్కొండ నియోజకవర్గంలో తొలి విగ్రహం గోన్ గోప్పులలో ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందని అన్నారు. అంబేద్కర్ భావజాలన్ని పనికిపుచ్చుకొని తన జీవితకాలం హక్కుల కోసం పోరాడిన, నాయకుడు గద్దర్ అని, తన ఆటపాటలతో తెలంగాణ ఉద్యమానికి ఊపిరిలుదిన గద్దర్ తెలంగాణ ఏర్పాటులో కీలకపాత్ర పోషించాడని తెలిపారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం గద్దర్ తెలంగాణ రాష్ట్రానికి చేసిన విశిష్ట సేవలను గుర్తించి సినీ రంగంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి గద్దర్ అవార్డులను ఇవ్వాలని నిర్ణయించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలెప్పుడు..?

మెదటిపేజీ తరువాయి

ఎన్నికలు నిర్వహించలేదు. దాంతో.. ఆయా పాలక వర్గాల స్థానాల్లో ప్రత్యేక అధికారుల్ని నియమిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు.. జనవరి 26తో 129 మున్సిపాలిటీలకు పదవీ కాలం ముగిసింది. రెండు రోజుల తర్వాత అంటే 28 జనవరి నాటికి కరీంనగర్ కార్పొరేషన్ పాలక వర్గం పదవీ కాలం ముగిసిపోనుంది. ప్రస్తుతానికి వీటి పరిపాలనను ప్రత్యేక అధికారుల పర్యవేక్షణలోకి వెళ్లనుండగా, కొత్త పాలక మండళ్లు ఏర్పడే వరకు వీరు నేతృత్వం వహించనున్నారు. ఇందుకోసం.. 128 మంది ప్రత్యేక అధికారుల్ని ప్రభుత్వం ఎంపిక చేసి బాధ్యతలు అప్పగించింది. కాగా.. నర్సాపూర్ మున్సిపాలిటీని మంచిర్యాల, కొత్తపల్లి మున్సిపాలిటీని కరీంనగర్ మున్సిపాలిటీలో విలీనం చేయడం ద్వారా రెండు స్థానాలు తగ్గిపోయినట్లు వెల్లడించింది.

## రాష్ట్రాలపై కేంద్రం దండయాత్ర మంచిది కాదు

మెదటిపేజీ తరువాయి

కాదని వెల్లడించారు. వర్సిటీల స్వయంప్రతిపత్తి హరించాలని కేంద్రం చూస్తోందని ముఖ్యమంత్రి ఆరోపించారు. వర్సిటీలపై రాష్ట్ర హక్కును కేంద్రం ఎలా తీసుకుంటుంది? అని ప్రశ్నించారు. కేంద్రం కుట్రలను ఎలాగైనా అడ్డుకోవాల్సిందేనని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులతో కలిసి యూజీసీ నిబంధనలపై పోరాడతామని తేల్చిచెప్పారు. యూజీసీ కొత్త నిబంధనలు రాజ్యాంగంపై దాడి అన్న రేవంత్ రెడ్డి రాష్ట్రాలపై కేంద్రం దండయాత్ర మంచిది కాదని హితువు పలికారు. ఇలాంటి విధానాలతో రాజ్యాంగం మనుగడ సాగిస్తుందా? అని ప్రశ్నించారు. అంబేడ్కర్ రాసిన రాజ్యాంగంలోనే అధికార విభజన ఉందన్నారు. కేంద్రం తక్షణమే యూజీసీ నిబంధనలు ఉపసంహరించుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ డిమాండ్ చేశారు. కేంద్రం ఒక్కొక్కటిగా రాష్ట్రాల హక్కులు గుంజుకుంటే ఎలా? అన్నారు. కేంద్రం తీరు ఇలాగే ఉంటే.. రాష్ట్రాలు నామమాత్రం అవుతాయని తెలిపారు. ప్రొఫెసర్ల వయోపరిమితి 65 కు పెంచే ఆలోచన ఉందని సీఎం రేవంత్ పేర్కొన్నారు.

## జనసేన పార్టీ శ్రేణులకు పవన్ కల్యాణ్ కీలక సందేశం

మెదటిపేజీ తరువాయి

21 అసెంబ్లీ స్థానాలు, 2 ఎంపీ స్థానాల్లో ఓటమి అనేది లేకుండా అన్నింటినీ గెలుచుకుంది. ప్రజలు అందించిన ఈ విజయాన్ని బాధ్యతగా భావిస్తున్నాం. ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో... కేంద్రం సహాయసహకారాలతో చిత్తశుద్ధితో ముందుకు వెళుతున్నాం. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 7 నెలల కాలంలో రూ.3 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులు వచ్చాయి. మారుమూల గ్రామాల్లో సైతం రోడ్ల నిర్మాణం, మౌలిక సదుపాయాల కల్పన జరుగుతోంది. 5 కోట్ల మంది ప్రజలు మాపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకుని, యువతకు పాతికేళ్ల భవిష్యత్తు అందించాలన్న దృఢ సంకల్పంతో పనిచేస్తున్నాం. ఇటువంటి పరిస్థితుల్లో కూటమిలోని మూడు పార్టీల శ్రేణులు అత్యంత బాధ్యతాయుతంగా వ్యవహరించాలి. అనవసరమైన వివాదాల జోలికి, విభేదాల జోలికి వెళ్లవద్దు. సోషల్ మీడియాలో వచ్చే తప్పుడు వార్తలపై, కూటమి అంతర్గత విషయాలపై వ్యక్తిగత అభిప్రాయాలు వెల్లడించవద్దు, బహిరంగంగా చర్చించవద్దు. నేను ఏ రోజూ పదవుల కోసం రాజకీయాలు చేయలేదు, ఇక ముందు కూడా అలాంటి రాజకీయాలు చేయను. నాకు తెలిసింది కష్టాల్లో ఉన్నవారి కన్నీళ్లు తుడవడం, నేను పుట్టిన నేలను అభివృద్ధి చేయడం మాత్రమే. ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ గ్రహించి కూటమి ఔన్నత్యాన్ని అర్థం చేసుకుని మనస్ఫూర్తిగా ముందుకు సాగాలని విజ్ఞప్తి చేస్తున్నాను. మార్చి 14న జరగనున్న జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం రోజున పార్టీ భవిష్యత్ లక్ష్యాల గురించి సమగ్రంగా చర్చించుకుందాం" అంటూ పవన్ కల్యాణ్ తన లేఖలో పేర్కొన్నారు.

# నాగులపల్లి గ్రామంలో సిసి కెమెరాల చోరీ

- గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకున్న గ్రామస్తులు
- 7 సీసీ కెమెరాలను ఎత్తుకెళ్లిన దొంగలు

**పెద్దేముల్ జనవరి 26(ప్రజాక్షేత్రం):**



పెద్దేముల్ మండల పరిధిలోని నాగులపల్లి గ్రామంలో గుర్తు తెలియని వ్యక్తులు ఏడు సీసీ కెమెరాలు దొంగతనం చేశారు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామంలోని గ్రామస్తులు అందరు కలిసి రూ.3 లక్షలతో ప్రధాన వీధుల్లో పది చోట్ల 31 సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించారు. ఈ కెమెరాలను గత అక్టోబర్ నెల 29వ తేదీనాడు వికారాబాద్ జిల్లా ఎస్పీ చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. కాగా గత శనివారం రాత్రి గ్రామంలో 7 సీసీ కెమెరాలు గుర్తు తెలియని వ్యక్తులు దొంగలించినట్లు గ్రామస్తులు వెల్లడించారు. సీసీ కెమెరా దొంగలించిన.. దొంగలను తక్షణమే పట్టుకోవాలని గ్రామస్తులు పోలీస్ అధికారులను కోరుతున్నారు.

## రక్షణ రంగ ఉద్యోగులు సేవలు ప్రశంసనీయం

- ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు





**ఎన్ ఎ డి జంక్షన్. జనవరి 26(ప్రజాక్షేత్రం):**

భారత స్వాతంత్ర పోరాటంలో ఎంతో మంది మహాత్ములు అందించిన సేవలు మహనీయమని ఈస్టర్న్ నావెల్ కమాండ్ డాక్ యార్డ్ కేటీబీ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు గంట్ల శీనుబాబు కొనియాడారు. ఆదివారం కాకాని నగర్ లోని కే టి బి కళాక్షేత్రంలో 76వ గణతంత్ర దినోత్సవవేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గంట్ల శ్రీను బాబు తొలుత భారత జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గంట్ల శ్రీను బాబు మాట్లాడుతూ దేశ రక్షణలో రక్షణ రంగ ఉద్యోగులు అందించిన సేవలు ప్రశంసనీయమన్నారు. నాటి త్యాగ మూర్తులు అందించిన ఫలాలు నేడు అందరు అనుభవిస్తున్నామన్నారు. అధికారులు, ఉద్యోగులు సంఘటితంగా ఉంటేనే సమస్యలు పరిష్కరించుకోగలమన్నారు. ఈ సందర్భంగా మహనీయులు చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో నేవెల్ డాక్ యార్డ్ కే టీబి అసోసియేషన్ అధ్యక్షులు బత్తుల చిరంజీవి, కార్యదర్శి విజనగరి భాస్కరరావు. కార్యవర్గ సభ్యులు ఎస్ రమణ, బి ఎస్ నాయుడు సన్యాసిరావు. రాజ్ కుమార్,యోగిత. పలువురు అధికారులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పెద్దేముల్లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు.

- జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి మండల ప్రత్యేక అధికారి సత్యనారాయణ



**పెద్దేముల్ జనవరి 26(ప్రజాక్షేత్రం):**

పెద్దేముల్ మండల కేంద్రం లోని ఎమ్మార్వో, విద్య వనరుల కేంద్రం, మండల పరిషత్ కార్యాలయం, ఉపాధి హామీ కార్యాలయం, మహిళా సమాఖ్య తదితర కార్యాలయాలలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లా డుతూ.. నేడు భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన దినం. భారతదేశ ప్రజలందరికీ సామాజిక, ఆర్థిక, రాజకీయంగా అందరూ సమానంగా హక్కులను పొందాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగ పరిషత్ కు అధ్యక్షత వహించి, ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగాన్ని రచించారని కొనియాడారు. అనంతరం ఆయా పాఠశాల విద్యార్థులకు స్వీట్లు, చాక్లెట్ ప్యాకెట్స్.. ప్రధానం చేసి, ఒకరికొకరు సీట్ల తినిపించుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక సత్యనారాయణ బి. సత్యనారాయణ, తహసీల్దార్ వెంకటేష్ ప్రసాద్,ఎంఈఓ నర్సింగ్ రావు, ఎంపీడీవో జర్నప్ప, వ్యవసాయ అధికారి పవన్ ప్రీతం, ఎంపీఓ రతన్ సింగ్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ సైమన్, ఏపీఓ నర్సింలు, ఏపిఎం బాలయ్య, రికార్డ్ అసిస్టెంట్ మహేష్, రమేష్, శ్రీనివాస్, విద్యార్థులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా సాగిన క్విజ్ పోటీలు

- స్వామి వివేకానంద యువజన సంఘం ఆధ్వర్యంలో పోటీల నిర్వహణ.
- హర్షం వ్యక్తం చేస్తున్న ఉపాధ్యాయులు



**బషీరాబాద్ జనవరి 25(ప్రజాక్షేత్రం)**

బషీరాబాద్ మండల పరిధిలోని దామర్చేడు గ్రామంలో స్వామి వివేకానంద యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్విజ్ పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ పోటీల్లో మొత్తం విద్యార్థులను ఐదు గ్రూపులుగా విభజించి, స్వామి వివేకానంద యువజన సంఘం తయారు చేసిన జీకే, సోషల్,సైన్స్,మ్యాథ్స్ అంశాలకు సంబంధించిన ప్రశ్నలను ఉపాధ్యాయులు పిల్లలకు అడగడం జరిగింది. ఈ సందర్భంగా ప్రెసిడెంట్ సిద్ధార్థ మరియు వైస్ ప్రెసిడెంట్ రాజల్లి వెంకటేష్ పాల్గొని విద్యార్థులు భవిష్యత్తులో పోటీ పరీక్షలలో ఉత్తమ ప్రతిభ కనబరచాలంటే జనరల్ నాలెడ్జ్ చాలా ముఖ్యమైన అంశమని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఆటల పోటీలో పిల్లల శరీర ఎదుగుదలకు ఎంతో ముఖ్యమైనవి అని.. అదేవిధంగా క్విజ్ పోటీలు అనేవి మానసిక సామర్థ్యాన్ని పెంపొందించుకోవడానికి ముఖ్యమైనవని పాఠశాల ప్రధానోపాధ్యాయులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్వామి వివేకానంద యువజన సంఘం అధ్యక్షుడు సిద్ధార్థ, ఉపాధ్యక్షుడు వెంకటేష్, సభ్యులు శ్యామ్, గణేష్ ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## మంగ్రాస్ పల్లిలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

- అంబేద్కర్ త్యాగన్ని స్మరించుకున్న గ్రామస్తులు.



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 26( ప్రజాక్షేత్రం):**

బంట్వారం మండల పరిధిలోని మంగ్రాస్ పల్లి గ్రామం ప్రాథమిక పాఠశాల లో 76 గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు,ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేస్తూ ప్రోత్సహించారు, ప్రతీ విద్యార్థికి భారత రాజ్యాంగ రూపకర్త, భారత రత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి జీవితమే ఒక ఆదర్శమని, అట్టడుగు స్థాయి నుండి అత్యున్నత స్థానంలో నిలబడి ప్రపంచ దేశాల విజ్ఞానపు ప్రతిమగా నిలిచారనని ఆ మహనీయుడి ఆశయాలకు అనుగుణంగా ముందు తరాలు సాగాలన్నారు, ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ధనలక్ష్మి, ఎస్ఎంసి చైర్మన్ బేగరి విజయలక్ష్మి, బహుమతుల దాతలు కావలి అనంతయ్య, గ్రామ పెద్దలు హనుమంతు, పెంటయ్య గ్రామస్తులు నిజాం, సుభాష్, నరేందర్, నర్సిములు,నజీర్, ప్రశాంత్ రెడ్డి, ఆబేద్ సురేష్, శ్రీనివాస్, శ్రీకాంత్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత అంబులెన్స్ సేవలు అభినందనీయం

- చారిటేబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత అంబులెన్స్ సేవలను ప్రారంభించిన.. ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి.
- జన్మనిచ్చిన గడ్డ ఋణం తీర్చుకుంటా.. ట్రస్ట్ చైర్మన్ సయ్యద్ మన్నన్



**పెద్దేముల్ జనవరి 26(ప్రజాక్షేత్రం):**

ఉచిత అంబులెన్స్ సేవలు కల్పించడం అభినందనీయం అని తాండూర్ శాసనసభ్యులు బుయ్యని మనోహర్ రెడ్డి అన్నారు. ఆదివారం చారిటేబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత అంబులెన్స్ సేవలు ఆయన చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... జన్మనిచ్చిన ఊరికి ఇలాంటి ఉచిత అంబులెన్స్ సేవలు కల్పించడం అభినందనీయమని చారిటేబుల్ ట్రస్ట్ చైర్మన్ సయ్యద్ మనన్ సేవలను కొనియాడారు. భవిష్యత్తులో ఇంకా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కీర్తించారు. కాగా ప్రజలకు అత్యవసర వైద్య సహాయం అందించేందుకు ఉచిత అంబులెన్స్ సేవలను ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఈ సేవలు 24 గంటలూ, వారంలో ఏడు రోజులు అందుబాటులో ఉంటాయి అని వెల్లడించారు.

**అంబులెన్స్ సేవలు:**

అత్యవసర వైద్య సహాయం, రోడ్డు ప్రమాదాలు, గుండెపోటు, గర్భిణీ స్త్రీలకు ప్రసవ సమయంలో సహాయం వంటి అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగపడతాయి.అత్యవసర పరిస్థితుల్లో, సమయానికి వైద్య సహాయం పొందడం అత్యంత ముఖ్యం. కాబట్టి, అంబులెన్స్ సేవలను వినియోగించుకోవడం ద్వారా అవసరమైన సహాయం పొందవచ్చు అని స్పష్టికరించారు.

**పుట్టిన ఊరి ఋణం తీర్చుకుంటా..చారిటేబుల్ ట్రస్ట్ చైర్మన్.**

భవిష్యత్తులో భగవంతుడు మంచి ఆయురారోగ్యాలను కల్పిస్తే, ఇంకా ఇలాంటి ఉచిత సేవా కార్యక్రమాలు ఎన్నో చేసి పుట్టిన గడ్డ రుణం తీర్చుకుంటానని ట్రస్ట్ చైర్మన్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి స్థానిక ఎమ్మెల్యే మనోహర్ రెడ్డికి ప్రత్యేకంగా ధన్యవాదాలు.. సయ్యద్ మన్నన్. ఈ కార్యక్రమంలో కోటపల్లి ఏఎంసీ చైర్మన్ అంజయ్య, వైస్ చైర్మన్ నారాయణరెడ్డి, సొసైటీ డైరెక్టర్ ఉప్పరి మల్లేశం, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు మైపాల్ రెడ్డి, గోపాల్ రెడ్డి, ప్రవీణ్ కుమార్, ఆనందచారి, డివై నరసింహులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ భారత రాజ్యాంగాన్ని చదవాలి

- రాజ్యాంగాన్ని చదవడం వల్ల సమాజంలో బాధ్యతయుతంగా నడుచుకుంటారు.. మండల ప్రత్యేక అధికారి సత్యనారాయణ వెల్లడి.
- జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు.



**పెద్దేముల్ జనవరి 26(ప్రజాక్షేత్రం):**

భారతదేశంలోని ప్రతి పౌరుడు భారత రాజ్యాంగాన్ని చదవాలని మండల ప్రత్యేక అధికారి బి.సత్యనారాయణ పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాల ఆవరణంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను విద్యార్థులు ఉపాధ్యాయులు గ్రామ ప్రజలు అందరు కలిసి ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సునీత మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో మెలగాలి, చదువు కన్నా సంస్కారం చాలా గొప్పదని విద్యార్థులకు సూచించారు. గణతంత్ర దినోత్సవం అంటే భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన దినం. ఈ విషయాన్ని ప్రతి ఒక్కరు తెలుసుకోవాల్సిన బాధ్యత ఉందని స్పష్టికరించారు. విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా, ఒక గొప్ప లక్ష్యాన్ని ఎంచుకొని ఆ లక్ష్యం దిశగా తమ విద్యాభ్యాసాన్ని కొనసాగించాలని వెల్లడించారు. చెడు వ్యసనాలకు అలవాటు పడి బంగారు



భవిష్యత్తును అంధకారం చేసుకోవద్దని వారు తెలిపారు. ఉన్నత చదువులు చదివి భవిష్యత్తులో గొప్ప స్థాయికి ఎదిగి తల్లిదండ్రులకు, గ్రామానికి, మండలానికి మంచి పేరు తీసుకురావాలని హితవు పలికారు.

రాజ్యాంగాన్ని చదవడం వల్ల కలిగే ప్రయోజనాలు:

**1. తమ హక్కులపై అవగాహన:**

ప్రతి భారతీయ పౌరుడికి మౌలిక హక్కులు (స్వేచ్ఛ, సమానత్వం, జీవన హక్కు, స్వతంత్ర భావన) గలవని అర్థం చేసుకోవచ్చు.రాజ్యాంగాన్ని అర్థం చేసుకోవడం ద్వారా, తగిన సందర్భాల్లో తమ హక్కులను రక్షించుకోవచ్చు. 2. పౌర బాధ్యతలు:రాజ్యాంగం కేవలం హక్కులను మాత్రమే కాకుండా, పౌరుల కర్తవ్యాలను కూడా నిర్దేశిస్తుంది.స్వచ్ఛత, జాతీయ సమైక్యత, ఇతరుల పట్ల గౌరవం వంటి అంశాలను అవగతం చేసుకోవచ్చు. 3. ప్రభుత్వ వ్యవస్థను అర్థం చేసుకోవడం: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్మాణం, విధానాలు, న్యాయ వ్యవస్థ, పార్లమెంట్ పనితీరు గురించి అవగాహన పెరుగుతుంది.ప్రభుత్వ విధానాలు, చట్టాలు, పాలనాపరమైన నిర్ణయాలపై అవగాహన పెంచుకోవడం ద్వారా ప్రజాస్వామ్యంలో తమ పాత్రను గుర్తించగలుగుతారు. 4. న్యాయ పరిజ్ఞానం:చట్టాల మార్గంలో వివిధ సమస్యలను పరిష్కరించుకోవడం, ప్రజాస్వామ్య విధానాన్ని బలోపేతం చేయడం సాధ్యమవుతుంది.నిర్దేశించిన న్యాయ ప్రక్రియలు ఎలా అమలు అవుతాయో అర్థం చేసుకోవచ్చు. 5. సమాజంలో సమతుల్యత:భారత రాజ్యాంగం సమానత్వాన్ని ప్రాముఖ్యత ఇస్తుంది, కాబట్టి అన్ని వర్గాల ప్రజలు సమాన హక్కులను పొందేలా సహకరించవచ్చు.వివిధ మతాలు, భాషలు, సంస్కృతులు ఉన్నప్పటికీ, అందరికీ సమాన అవకాశాలు కల్పించేలా రాజ్యాంగం పని చేస్తుంది అని వివరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి బి. సత్యనారాయణ, తాహసిల్దార్ వెంకటేష్ ప్రసాద్, జిహెచ్ఎం సునీత, బాలికల పాఠశాల జిహెచ్ఎం అక్కమహాదేవి, ఎంపీపీఎస్ ప్రధానోపాధ్యాయురాలు అన్నపూర్ణ, ప్రముఖ కవి ఆంగ్ల ఉపాధ్యాయుడు నరేందర్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ ప్రజలు, గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

# దామర్చేడ్ గ్రామంలో ఘనంగా గణతంత్ర వేడుకలు

- ఉపాధ్యాయుడు అంబా ప్రసాద్ వంటగది కోసం ప్రత్యేక చొరవ
- చేయి చేయి కలిపిన గ్రామస్తులు
- గ్రామస్తుల స్పందన అద్భుతమని ఉపాధ్యాయుల వెల్లడి
- ఉపాధ్యాయులు కూడా తలా 3000 విరాళం ప్రకటన





**బషీరాబాద్ జనవరి 26 (ప్రజాక్షేత్రం)**

బషీరాబాద్ మండల పరిధి దామర్చేడ్ గ్రామంలో విద్యార్థుల ఆటలు,పాటలు పెద్దల ఉపన్యాసాలతో గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు మాట్లాడుతూ... స్వాతంత్ర,గణతంత్ర దినోత్సవాలు మధ్య తేడాను చాలా చక్కగా వివరించారు. అదేవిధంగా ప్రోగ్రాం విజయవంతం కావడంలో ముఖ్య పాత్ర పోషించిన దాతలను, అభినందించారు. గ్రామస్తుల సహాయ, సహకారాలు అద్భుతమని గ్రామస్తుల అండతో పాఠశాలను మరింత బలోపితం చేయుటకు కృషి చెస్తామని పేర్కొన్నారు. ఈ క్రమంలో పాఠశాల ఆవరణంలో అసంపూర్తిగా నిర్మాణంలో ఉన్న వంటగదిని, వంటవారు పడుతున్న ఇబ్బందులను చూసి అదే పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న అంబా ప్రసాద్ అనే ఉపాధ్యాయుడు తలా ఓ చేయి వేస్తే వంటగది భవనం నిర్మాణం అవుతుందని చెప్తూ... నా వంతు పది బస్తాల సిమెంట్ ఇస్తా అంటూ ప్రేరణ కల్పించడంతో గోవింద్ అనే యువకుడు తన వంతుగా 15 బస్తాల సిమెంట్, కుమ్మరి శామప్ప, వడ్ల శేఖర్ తల వెయ్యి రూపాయలు విరాళం ప్రకటించారు. దాంతో గ్రామస్తుల స్పందన చూసి ఉపాధ్యాయులు కూడా తము అందరం కూడా తలో 3000 రూపాయలను అందజేస్తామని వెల్లడించారు. తదనంతరం గ్రామ పెద్దలు యువజన సంఘాల సమక్షంలో వీలైనంత త్వరగా భవనం నిర్మించి ప్రారంభోత్సవం చేసేలా చూడాలని ఉపాధ్యాయులు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలందరికీ సంక్షేమ పథకాల అందించే భరోసా నాది

- రాక్షస పాలన అంతం చేసి ప్రజా పాలన తీసుకొచ్చాం.
- రేషన్ కార్డులు పార్టీలకతీతంగా ఎంపిక చేశాం.
- కెసిఆర్ కు కూడా రైతు భరోసా అందిస్తాం.
- ఎమ్మెల్యేగా నన్ను ఆశీర్వదించిన ప్రజలందరికీ రుణపడి ఉంటా..

ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి వెల్లడి.



పెద్దేముల్ జనవరి 26(ప్రజాక్షేత్రం):

నిరుపేదలందరికీ సంక్షేమ పథకాలు అందించే భరోసా నాది అని తాండూర్ శాసనసభ్యులు బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం పెద్దేముల్ మండల పరిధిలోని మంబాపూర్ గ్రామంలో నిరుపేదలు అందరికీ ప్రభుత్వ పథకాలు అమలుపరిచి భద్రత పత్రాలను అందజేశారు.ఈ సంధర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న, ఆరు గ్యారంటీ లు అమలు చేసి తీరుతామని స్పష్టం చేశారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 22 వేల కోట్లు రుణమాఫీ చేశాము. ఇంకా ఎవరికైనా రుణమాఫీ కానీ రైతుల ఎవరైతే ఉంటారో వారికి కూడా రుణమాఫీ చేస్తామని భరోసాని కాగా ప్రతి పేదవారికి రేషన్



కార్డులు పార్టీలకు అతీతంగా ఎంపిక చేశామని ఆయన వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు భరోసా పథకాన్ని వ్యవసాయం చేసే ప్రతి రైతుకు రైతు 12వేలు అందిస్తాం అని అభి మానించారు. కెసిఆర్ కు కూడా రైతు భరోసా అందిస్తామని స్పష్టం చేశారు.సంక్షేమ పథకాలు రానివారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు, పేదలందరికీ సంక్షేమ పథకాలు ఇచ్చే బాధ్యత నాది. ఎవరికైనా సంక్షేమ పథకాలు అందాన్ని వారు ఉంటే గ్రామ సభలో దరఖాస్తులు ఇవ్వండి. వచ్చిన దరఖాస్తులను అధికారులు పరిశీలిస్తారు అనీ పునరుద్ఘాటించారు.ప్రతిపక్ష నాయకుల మాటలు నమ్మొద్దని, ప్రజలకు సూచించారు .సంక్షేమ పథకాల అమలు నిరంతర ప్రక్రియ చివరి లబ్ధిదారుని వరకు సంక్షేమ పథకాలు అందజేస్తామని భరోసానిచ్చారు. ఎన్ఆర్ఈజీఎస్ కింద జాబ్ కార్డు కలిగిన ప్రతి కూలి రైతుకు సంవత్సరానికి 12000 అందజేస్తామని ఆయన అన్నారు. దళారుల మాటలు నమ్మొద్దని కాంగ్రెస్ ప్రభుత్వం పేదల కోసం పనిచేసే ప్రభుత్వమని వెల్లడించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఏడు లక్షల కోట్ల అప్పులు చేసి రాష్ట్రన్ని దివాలా తీసేలా చేసిందని దుయ్యబట్టారు. పది సంవత్సరాలలో ప్రజలకు ఇచ్చిన హామీలన్నిటిని ఎగ్గొట్టిందని ఆరోపించారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంలో ఇచ్చిన మాట ప్రకారం ఎంత కష్టమైనా ఎంత నష్టమైనా ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను తప్పకుండా నెరవేరుస్తామని దీమ వ్యక్తం చేశారు. రానున్న నాలుగు ఏళ్లలో తాండూర్ ప్రాంతాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని ఆయన అన్నారు. కాంగ్రెస్ అంటే మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వమని స్పష్టీకరించారు. గత ప్రభుత్వం పదేళ్లలో ఒక్క పేదవాడికి కూడా ఒక రేషన్ కార్డు ఇచ్చిన మానాన పోలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన ఒక సంవత్సరంలోనే రాష్ట్రంలోని పేదలందరికీ తెల్ల రేషన్ కార్డులు ఇచ్చిన ఘనత మాది అని పేర్కొన్నారు. ఈ మేరకు బిఆర్ఎస్ నాయకుల అసత్య ప్రచారాలను నమ్మొద్దని ప్రజలకు సూచించారు. గత ప్రభుత్వం కోటిపల్లి ప్రాజెక్టులో తట్టెడు మట్టి తీసిన పాపాన పోలేదు, కానీ ప్రభుత్వం ఏర్పడిన ఒక సంవత్సరంలోపే సుమారు 120 కోట్ల రూపాయల నిధులను మంజూరు చేసి ప్రాజెక్టు కింద ఉన్న సాగుభూమి రైతులందరికీ నీరు అందించే బాధ్యత నాది అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి బి. సత్యనారాయణ, తహసిల్దార్ వెంకటేశ్ ప్రసాద్, ఎంపీడీవో జర్నప్ప, వ్యవసాయ అధికారి పవన్ ప్రీతం,కోట్ పల్లి ఏఎంసీ చైర్మన్ అంజయ్య, వైస్ చైర్మన్ ఎస్. నారాయణ రెడ్డి, తట్టేపల్లి ఏఎంసి డైరెక్టర్ ఉప్పరి మల్లేశం, వికారాబాద్ జిల్లా ఉపా అధ్యక్షుడు ఎల్లారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రవీణ్ కుమార్, మంబాపూర్ గ్రామ కమిటీ అధ్యక్షుడు మైపూస్, మాజీ ఎంపిటిసి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ ప్రకాశం, యువ నాయకుడు యాదయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహేష్ కుమార్, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

బంటారం జనవరి 26(ప్రజాక్షేత్రం)

76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను బంటారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ, పాఠశాల ఆవరణంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ..స్వాతంత్ర భారతావని మొట్టమొదటి రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ 1950 జనవరి 26న 21 ఫిరంగుల సెల్యూట్ స్వీకరించడంతోపాటూ, భారత జాతీయ జెండాను ఎగురవేసి దేశాన్ని సంపూర్ణ గణతంత్ర దేశంగా ప్రకటించారు. దాదాపు 200 ఏళ్ల బ్రిటిషర్ల పాలన అనంతరం.. 1947 ఆగస్టు 15న దేశానికి స్వాతంత్రం వచ్చినా.. 1950వ దశకంలోనే భారత్‌కు సంపూర్ణ స్వరాజ్యం సిద్ధించింది. ఎన్నో త్యాగాలు చేసి తమ ప్రాణాలనే తృణప్రాయంగా భావించి ఎందరో స్వరాజ్య పోరాటంలో సమిధులుగా మారారు.వ్యాపారం కోసం దేశానికి వచ్చిన ఆంగ్లేయులు.. నాటి భారతావనిలోని పరిస్థితులను తమకు అనుకూలంగా మలచుకున్నారు. దేశంలోని రాజులు, సంస్థానాధిపతుల మధ్య ఉన్న అనైక్యతను ఆసరగా చేసుకున్న బ్రిటిషర్లు క్రమంగా వారిని తమ చెప్పుచేతల్లో పెట్టుకుని పాలనపై పట్టుసాధించారు. అనేక రాజ్యాలు, సంస్థాలుగా ఉన్న భారతావనిని.. విభజించు పాలించు విధానం అవలంభించి.. అధికారం హస్తగతం చేసుకున్నారు. దాదాపు రెండు శతాబ్దాలకుపైగా ఆంగ్లేయులు పాలనలో ఉన్న భరతమాతకు.. సుదీర్ఘ పోరాటం తర్వాత 1947లో విముక్తి లభించింది. దేశ స్వాతంత్ర్యం కోసం వేలాది మంది ప్రజలు తమ ధన మాన ప్రాణత్యాగాలు చేశారు. ఇక,






అహింస అనే ఆయుధంతో భారతీయులను ఒక్కతాటిపైకి తీసుకొచ్చిన గాంధీ.. జాతీయ ఉద్యమాన్ని కొత్త పుంతలు తొక్కించారు.అయితే, 1947 ఆగస్టు 15న స్వాతంత్ర వచ్చినా 1950వ దశకంలోనే దేశానికి సంపూర్ణ స్వరాజ్యం సిద్ధించింది. స్వాతంత్రం తర్వాత గణతంత్ర దేశంగా 1950 జనవరి 26న భారత్ అవతరించింది. అదే రిపబ్లిక్ డే.. అయితే, దీని ప్రాముఖ్యత తెలియని జనానికి ఇదొక సాధారణ సెలవు రోజు. సరదాగా ఇంటి పట్టున ఉంటూ సినిమాలు, షికార్లు, షాపింగ్‌లతోనూ కాలక్షేపం చేస్తారు. కానీ, దేశ స్వాతంత్రం కోసం ఎన్నో త్యాగాలు చేసి తమ ప్రాణాలనే తృణప్రాయంగా భావించి, స్వరాజ్య యజ్ఞంలో సమిధలైన గొప్ప వ్యక్తులను ఈ రోజు ఎంత మంది స్మరిస్తున్నారు? జాతీయ సెలవు రోజున ఎంత మంది వారి ఆదర్శాలను వల్లించుకుంటున్నారు? దేశ స్వాతంత్రం మీద నేటి యువతకి ఎంత అవగాహన ఉంది? అన్న అంశాలపై మాట్లాడారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, కాంగ్రెస్ పార్టి మడల అధ్యక్షుడు వెంకటేశం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, నర్శిములు, మోగులయ్య, ఆడిషనల్ కలెక్టర్, సుధీర్, మర్పల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్, యాదగిరి, మాజీ సర్పంచ్, లావణ్య శ్రీనివాస్, కమిటీ సభ్యుడు గోరటి సుధాకర్, గ్రామ కార్యదర్శి గోపాల్, మాజీ ఎంపిటిసి పద్మా వెంకటేశం, గ్రామ సీనియర్ నాయకులు, సిద్ధి రాములు, విద్యాసాగర్, ఆశప్ప, మోషప్ప, కావలి శ్రీకాంత్, ఎపిఓ సుధాకర్, ఫీల్డ్ అసిస్టెంట్ రమేష్, గ్రామస్తులు, కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలు మంజూరు ఉత్తర్వుల పంపిణీ

చౌటుప్పల్ జనవరి 26(ప్రజాక్షేత్రం)

చౌటుప్పల్ మండలం మసీదు గూడెంలో ప్రజాపాలన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా లబ్ధిదారులకు మంజూరు ఉత్తర్వుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ చేసిన గౌరవ మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి గత ప్రభుత్వం పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లులు కట్టిస్తానని చెప్పి మోసం చేసింది అప్పటి ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని చిన్న బిన్నం చేసిన ప్రజలకు ఇచ్చిన మాట కోసం మీ ఆశీర్వాదంతో ఒక్కొక్క హామీని నెరవేర్చుకుంటూ వస్తున్నాము పార్టీలకతీతంగా ప్రతి ఒక్క లబ్ధిదారునికి ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డులు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా రైతు భరోసా ఇస్తాం ప్రతి పేదవానికి సంక్షేమ పథకాలు అందించాల్సిన బాధ్యత శాసనసభ్యుడిగా నా పైన ఉంది పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందాలన్నదే మా కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క ఆలోచన బి ఆర్ ఎస్ ప్రభుత్వం పదేళ్లలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదు



2014 ముందు కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ కార్డులు ఇచ్చింది.. మళ్లీ ఇప్పుడు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ కార్డులు ఇస్తుంది కొత్త రేషన్ కార్డుల మంజూరు నిరంతర ప్రక్రియ ఎవరు కూడా అధైర్య పడవద్దు అందరికీ పథకాలు అందుతాయి మీకు ఇచ్చిన హామీలను నెరవేర్చడానికి మీకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవడానికి కాంగ్రెస్ ప్రభుత్వం రాత్రింబవళ్లు కష్టపడుతుంది బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరిగే పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు

## దొంగలను పట్టుకునే సీసీ కెమెరాలనే
# దొంగలించిన టెక్నికల్ దొంగలు

- ఆశ్చర్యపోతున్న నాగులపల్లి గ్రామస్తులు

పెద్దేముల్ జనవరి 26(ప్రజాక్షేత్రం):,



దొంగతనాలను అరికట్టడానికి ఏర్పాటు చేసుకున్న సీసీ కెమెరాలనే ఎత్తుకెళ్లిన దొంగలు. వివరాల్లోకి వెళ్ళితే పెద్దేముల్ మండలంలోని నాగులపల్లి గ్రామంలో గ్రామస్తులు కలిసి రూ.3లక్షలతో పది చోట్ల 31 కెమెరాలు ఏర్పాటు చేశారు. అక్టోబర్ 29 నాడు నాగులపల్లి లో సీసీ కెమెరాల ప్రారంభోత్సవానికి జిల్లా ఎస్పీ నారాయణ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఐతే శనివారం రాత్రి 7 కెమెరాలను దొంగలు ఎత్తుకొల్లినట్లు గ్రామస్తులు తెలిపారు. నాగులపల్లి లో సీసీ కెమెరాను ఎత్తుకెళ్లిన గుర్తు తెలియని దొంగలు ఎత్తుకెళ్లడంతో గ్రామస్తులు చుట్టుపక్కల వారు భయాందోళన చెందుతున్నారు. పోలీసులు స్పందించి దొంగలను పట్టుకొని సీసీ కెమెరాలను రికవరీ చేయాలనీ గ్రామస్తులు కోరుతున్నారు.



## ఘనంగా ప్రాథమిక పాఠశాలలో
# గణతంత్ర దినోత్సవ వేడుకలు



నారాయణపురం జనవరి 26 (ప్రజా క్షేత్రం)

ప్రాథమిక పాఠశాల గణతంత్ర దినోత్సవ వేడుకలు విజయవంతంగా నిర్వహించడం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం రాజేశ్వరి గారు జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది . అదేవిధంగా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎం ఈ ఓ శ్రీనివాస్ మరియు శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ గుత్తా శేఖర్ రెడ్డి విచ్చేయడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన ఆటలు ,ఉపన్యాసం మరియు డాన్స్ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు శ్రీ గుత్తా శేఖర్ రెడ్డి తన సొంత ఖర్చులతో బహుమతులు ఇప్పించడం జరిగింది.అదేవిధంగా వారి చేతుల మీదగా బహుమతులను అందించడం జరిగింది.ఈ కార్య క్రమంలో ఉపాధ్యాయులు, కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు సుక్క స్వామి, పాఠశాల స్వీపర్ బోయ నరసింహ ,బోయ అనిల్ కుమార్ మీడియా రిపోర్టర్ , గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

# రైతు భరోసా,ఇందిరమ్మ ఇండ్లు, ఆత్మీయ భరోసా,రేషన్ కార్డుల మంజూరి పత్రాల పంపిణీ



నిజామాబాద్ జనవరి:26(ప్రజాక్షేత్రం):

డొంకేశ్వర్ మండలం గంగాసముందర్ గ్రామంలో ప్రజాపాలనలో రైతు భరోసా,రేషన్ కార్డుల పంపిణీ,ఇందిరమ్మ ఇండ్లు,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,కార్యక్రమం ఆదివారం నిర్వహించడం జరిగింది.లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ కాంగ్రెస్ పరిపాలనలో కొత్త రేషన్ కార్డులు ఇందిర మైండ్లు ఆత్మీయ భరోసా రైతు భరోసాలు తీసుకోవడం చాలా ఆనందంగా ఉందని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు భూమేష్ రెడ్డి,దేగం గంగారెడ్డి,గణేష్ గౌడ్ సుమన్,స్రవంతి,మహిపాల్ చారి,ఎమ్మార్వో ఎస్ఐ,ఎంపీఓ,ఏఈఓ,స్థానిక సెక్రెటరీ,కారోబారి మరియు అధికారులు నాయకులు లబ్ధిదారులు ప్రజలు పాల్గొన్నారు,

# ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

నిజామాబాద్ జనవరి:26(ప్రజాక్షేత్రం):



ఆలూర్ మండల కేంద్రంలో తహసిల్దార్ కార్యాలయం ఎదుట జెండాను ఎమ్మార్వో రమేష్ ఆదివారం ఆవిష్కరించారు. అలాగే గ్రామ పంచాయతీ ఆవరణలో గ్రామ సెక్రెటరీ రాజలింగం జెండాను ఎగరవేశారు. మరియు జడ్.పి.హెచ్. ఎస్ ఉన్నత పాఠశాలలో ఎంఈఓ నరేం దర్ విద్యార్థులు జెండా ఆవిష్కరించారు. అనంతరం ఆట పోటీలలో విజేతలుగా ఉన్న విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు గ్రామ ప్రజలు యువకులు మహిళలు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## 87 సం,,రాల దళిత వృద్ధుడితో జాతీయ జెండావిష్కరణ



నారాయణపురం జనవరి 26 (ప్రజా క్షేత్రం)

75 సంవత్సరాల గణతంత్ర దినోత్సవం సందర్భంగా మాదిగ విద్యార్థి, యువజనులు వినూత్నంగా 87 సం,,రాల ఒక దళిత(మాదిగ) జాతి వృద్ధుడితో జాతీయ జెండావిష్కరణ చేయించారు.నేడు మాదిగ విద్యార్థి, యువజనుల తరుపున ఏర్పాటు చేసిన జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో నేటి విద్యార్థుల తరుపున పంది రాకేశ్, యువత తరుపున వడ్డేపల్లి రాజు లతో అంబేద్కర్ గారి ఫోటో, భారత రాజ్యాంగం ఫోటోలకు పూలమాలలు వేయించడం జరిగింది.అట్లాగే మాదిగ జాతిలో నుండి మొట్టమొదటి మాదిగ సర్పంచ్ గా పని చేసిన మాజీ సర్పంచ్ కట్టెల భిక్షపతి , సర్పంచ్ గా పోటీ చేసిన సుక్క స్వామి, యువ జర్నలిస్టు బోయ అనిల్ గార్లతో కొబ్బరికాయలు కొట్టించి గౌరవించుకోవడం జరిగింది. మాదిగ జాతిలో తాతల తరంలో (వృద్ధతరంలో) మిగిలిన మన కట్టెల (తొండి) ముత్తయ్య గారితో జాతీయ జెండా ఆవిష్కరణ చేయించి, పాత తరాన్ని గౌరవించారు.గతంలో ఎవరూ తీసుకొననటువంటి వినూత్నమైన నిర్ణయం తీసుకోవడం జరిగిందని నిర్వాహకులు తెలియజేశారు. మన దేశాన్ని, మన రాజ్యాంగాన్ని, మన అంబేద్కర్ని, మన మహనీయులను, యావత్ జాతిని, గౌరవించుకోవాలనే ముఖ్య ఉద్దేశంతోనే ఇలాంటి నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, దళిత విద్యార్థులు, యువజనులు పాల్గొన్నారు.

## ఉడతల రాములు కుటుంబానికి 10.000 రు ఆర్థిక సాయం

- మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సయ్యద్ గఫార్



నాంపల్లి జనవరి 26(ప్రజాక్షేత్రం)

నేరళ్లపల్లీ గ్రామం నందు ఉడుత రాములు కొద్దిరోజుల క్రింద ఆక్సిడెంట్ జరగడం వల్లన చికిత్స పొందుతూ తేదీ 25/01/2025 రోజున మరణించడం జరిగింది అది తెలుసుకున్న మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సయ్యద్ గఫార్ గారు 10,000/- రూపాయలు సహాయం అందించడం జరిగింది. గ్రామంలో ఎలాంటి సమస్య వచ్చినా ఏ సమయం లో కానీ తలుపు తట్టుతే చాలు నేనున్నాను అంటూ మనముందుండి పరిస్కరించే గొప్ప నాయకుడు మన గఫార్ ఈ కార్యక్రమంలో సయ్యద్ బాసిత్ (సద్దాం), గ్రమశాఖ బచ్చనబోయిన రమేష్,గునేబోయిన యాదయ్య,మల్లయ్య ,రాములు ,బచ్చనబోయిన కొండల్ ,వంగూరి సైదులు,ఉడుత పర్వతాలు,ఎడ్ల వెంకన్న ,శ్రీరాములు ,మేకల రాజు ,కర్నాటి అంజి పల్లె క్షత్రయ్య,చందుపాషా,సైదుసేన్, హస్సేన్, మాద రమేష్,బారి యాదయ్య ,టేకులపల్లి వెంకన్న,ఎరుకల వెంకటేష్,ఆక నర్సింహ,ఆక లింగయ్య నరసమ్మ,ఎడ్ల చంద్రయ్య,ఎడ్ల అంజి, పెద్దులు,మదగోని మారయ్య, ఉడుత యాదయ్య,బొద్దోజు మురళీ,పల్లె అంజనేలు,శ్రీరాములు,ఎడ్ల సైదయ్య, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొనడం జరిగింది.

## వలిగొండ మండల విద్యారంగ సమస్యలు వెంటనే పరిష్కరించాలి

- లావు డియా రాజు ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి.






వలిగొండ జనవరి 26( ప్రజాక్షేత్రం)

భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ వలిగొండ మండల 20వ మహాసభలు .వలిగొండ ప్రగతి కళాశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియా రాజు పాల్గొని మాట్లాడుతూ. పెండింగ్లో ఉన్న 8300 కోట్ల స్కాలర్షిప్ల వెంటనే విడుదల చేయాలన్నారు. స్కాలర్షిప్ విడుదల కాక చదువుకు దూరం అయ్యే పరిస్థితి నెలకొంది అని అన్నారు .వలిగొండ మండల పేరుతో బీబీనగర్ లో కొనసాగుతున్న ఎస్సీ బాలికల గురుకులములోని .వలిగొండకు. మార్చి. సొంత బవనం నిర్మాణం చేయాలని డిమాండ్ చేశారు .వలిగొండ మండలం లోని జూనియర్ కళాశాల వద్ద పెండింగ్ లో ఉన్న రిక్వెస్ట్ బస్టాండ్ ను. పూర్తిస్థాయిలో నిర్మాణం చేయాలన్నారు. విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని లేకపోతే మండలంలోని విద్యార్థులను. కదిలించి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు .మైసూర్ల నరేందర్ .వేముల జ్యోతిబాసు .బుగ్గ ఉదయ్ .ఎండి ఫర్దీన్ .వేములకొండ వంశీ సాయి. వినయ్ . ప్రణీత్ పాల్గొన్నారు.

# చేవెళ్ల మండల కేంద్రంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

- బిపలు కార్యక్రమాల్లో పాల్గొన్న పాల్గొన్న ఎస్ఎఫ్ఐ నాయకులు.
- బిఅధ్యక్ష కార్యదర్శులు సమీర్,చందు.



చేవెళ్ల జనవరి 26(ప్రజాక్షేత్రం):

చేవెళ్ల మండల కేంద్రంలో బాబు జగ్జీవన్ రావు వోకేషనల్ పారామెడికల్ జూనియర్ కాలేజ్, శ్రీ చైతన్య కాలేజ్, వివేకానంద కాలేజ్ ,76 వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఎస్ఎఫ్ఐ చేవెళ్ల మండల అధ్యక్ష కార్యదర్శులు ఎండ్. సమీర్, చందు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంత పెద్ద దేశం మనకు ఉండటం, అందులోనూ ప్రపంచంలో అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంగా ఉండటం.. అందులోనూ స్వయంగా రాజ్యాంగాన్ని అమల్లోకి తెచ్చుకొని.. 75 ఏళ్ల పూర్తి చేసుకొని.. 76వ వసంతంలోకి అడుగుపెడుతుండటం ఎంతో గొప్ప విషయం.1950లో భారత దేశ రాజ్యాంగం అమల్లోకి వచ్చింది. ప్రపంచంలోని అద్భుతమైన, ఆదర్శప్రాయమైన రాజ్యాంగాల్లో మనది ఒకటి. ఈ సందర్భంగా.. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ని మనం తప్పక గుర్తు చేసుకోవాలి.ఆయన జీవితం మొత్తం బడుగు, బలహీన వర్గాల కోసమే తపించారు. ఏం చేసినా వారి క్షేమాన్ని మనసులో పెట్టుకొనే చేశారు. వారి అభ్యున్నతే ధ్యేయంగా ముందడుగులు వేసి.. రాజ్యాంగంలో ప్రతీ అక్షరాన్నీ.. సమానత్వం,సంక్షేమ భావనతో రూపొందించారు. ఆ ఉన్నతమైన ఆశయాలతో రూపుదిద్దుకుంది కాబట్టే.. ఇన్నేళ్లైనా మన రాజ్, ఈ సందర్భంలో వారు మాట్లాడుతూ భారతదేశ గణతంత్ర దినోత్సవం,

### భారతదేశ గణతంత్ర దినోత్సవం ఎప్పుడు?

భారత గణతంత్ర దినోత్సవం ప్రతి సంవత్సరం జనవరి 26న వస్తుంది.భారతదేశ గణతంత్ర దినోత్సవం అంటే ఏమిటి?గణతంత్ర దినోత్సవం మూడు భారతీయ జాతీయ సెలవుదినాలలో ఒకటి మరియు ఇది జనవరి 26, 1950న జరిగిన భారత రాజ్యాంగం యొక్క అమల్లోకి వచ్చిన జ్ఞాపకార్థం. భారతదేశం ఆగస్టు 15, 1947న బ్రిటన్ నుండి స్వాతంత్ర్యం పొందింది (దీనిని ప్రత్యేక జాతీయ సెలవుదినంగా జరుపుకుంటారు), కానీ దాని మొదటి మూడు సంవత్సరాలు దేశం ఎక్కువగా 1935 నాటి కలోనియల్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా చట్టం ద్వారా పాలించబడింది. స్వాతంత్ర్యం ప్రకటించబడిన కొద్దికాలానికే, ప్రావిన్షియల్ అసెంబ్లీలచే ఎన్నుకోబడిన ఒక రాజ్యాంగ సభ కొత్తగా స్వతంత్ర దేశాన్ని పరిపాలించే రాజ్యాంగాన్ని రూపొందించడానికి వెళ్ళింది. రెండు సంవత్సరాలకు పైగా, భారతదేశం యొక్క రాజ్యాంగం పూర్తయింది మరియు భారతదేశ స్వతంత్ర ప్రజాస్వామ్య ప్రభుత్వ స్థాపనను పటిష్టం చేసింది. 1930లో భారత జాతీయ కాంగ్రెస్ పూర్ణ స్వరాజ్ (పూర్తి స్వరాజ్యం) స్వాతంత్ర్య ప్రకటనకు ఆమోదం తెలుపుతూ జనవరి 26ని అధికారికంగా అమలు చేసే తేదీగా ఎంపిక చేయబడింది – ఇది బ్రిటన్ నుండి స్వాతంత్ర్యం పొందే దిశగా మొదటి దశగా పరిగణించబడుతుంది.1950 రాజ్యాంగంతో, దేశం అధికారికంగా రిపబ్లిక్ ఆఫ్ ఇండియాగా పిలువబడింది . దాని ఉపోద్ఘాతం ప్రకారం "తన పౌరులందరికీ న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం మరియు సౌభ్రాతృత్వాన్ని భద్రపరిచే సార్వభౌమ సామ్యవాద లౌకిక ప్రజాస్వామ్య రిపబ్లిక్.

## 76వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు 10.000 అందజేసిన

- సింగిల్ విండో చైర్మన్ గట్టుపల్లి నర్సిరెడ్డి

నాంపల్లి జనవరి 26(ప్రజాక్షేత్రం)

76వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నాంపల్లిలో 10వ తరగతి విద్యార్థుల విద్యార్థులకు స్పెషల్ క్లాసెస్ మరియు సాయంకాల సమయంలో పిల్లలకు బ్రెయిన్ శార్పుగా ఉండాలంటే నిరుపేద పిల్లలు డ్రై ఫ్రూట్స్ తినాలనే ఆలోచనతో వేదికపై తక్షణమే పదివేల రూపాయలను అందజేశారు ఇలాంటి కార్యక్రమాలు ఇంకెన్నో చేస్తానని హామీ



ఇచ్చారు ఈ కార్యక్రమంలో భాగంగా నాంపల్లి మండల ప్రజా ప్రతినిధులు మీడియా మిత్రులు గ్రామ పెద్దలు ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## మొయినాబాద్‌లో ఘనంగా గణతంత్ర దినోత్సవం వేడుకలు

- మొయినాబాద్ మండలలో 76గణతంత్ర దినోత్సవ వేడుకలో పాల్గొన్న ఎస్ఎఫ్ఐ నాయకులు.
- డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ లాంటి మహానీయుల అడుగుజాడలో నడవాలి.
- ఎస్ ఎఫ్ ఐ అధ్యక్ష కార్యదర్శులు చరణ్, తేజ.

చేవెళ్ల,జనవరి,26(ప్రజాక్షేత్రం):

మొయినాబాద్ మండల కేంద్రంలో కాకతీయ హై స్కూల్ ,76 వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు..ఎస్ఎఫ్ఐ మొయినాబాద్ మండల అధ్యక్ష కార్యదర్శులు చరణ్ ,బేగరి తేజ.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఈ భారతదేశ స్వతంత్రాన్ని తీసుకొచ్చిన మహాత్ముడు ఎంతోమంది చాగనేతలు ఉండటం అందులోనూ ప్రపంచంలో అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంగా ఉండటం. అందులోనూ స్వయంగా రాజ్యాంగాన్ని అమల్లోకి తెచ్చుకొని.. 75 ఏళు పూర్తి చేసుకొని.. 76వ వసంతంలోకి అడుగుపెడుతుండటం



ఎంతో గొప్ప విషయం.1950లో భారత దేశ రాజ్యాంగం అమల్లోకి వచ్చింది. ప్రపంచంలోని అద్భుతమైన, ఆదర్శప్రాయమైన రాజ్యాంగాల్లో మనది ఒకటి. ఈ సందర్భంగా.. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ని మనం తప్పక గుర్తు చేసుకోవాలి.ఆయన జీవితం మొత్తం బడుగు, బలహీన వర్గాల కోసమే తపించారు. ఏం చేసినా వారి క్షేమాన్ని మనసులో పెట్టుకొనే చేశారు. వారి అభ్యున్నతే ధ్యేయంగా ముందడుగులు వేసి రాజ్యాంగంలో ప్రతీ అక్షరాన్నీ సమానత్వం,సంక్షేమ భావనతో రూపొందించారు. ఆ ఉన్నతమైన ఆశయాలతో రూపుదిద్దుకుంది కాబట్టే.. ఇన్నేళ్లైనా మన రాజ్యాంగం తన విలువల్ని ఏమాత్రం కోల్పోలేదు ప్రతి భారతీయులకు 76 వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ బన్నీ, చరణ్ ,అభి యాదవ్, సాయి కిరణ్ ,దిలీప్, అనిల్,చందు యాదవ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆర్ గ్యారంటీలు తప్పకుండా అమలు చేస్తాం

- రేవంత్ రెడ్డి వచ్చిన మాట తప్పనివాడు.
- రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక పథకముల ప్రారంభోత్సవ సభ.
- రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి.

చేవెళ్ల,జనవరి26,(ప్రజాక్షేత్రం):

షాబాద్ మండలం ఎట్లఎర్రవల్లి గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం నూతనంగా అమలుపరుస్తున్న పథకాలను ప్రారంభించిన





రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి.మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారెంటీలను గ్యారంటీ గా అమలు చేస్తాం. ఏళ్ల తరబడి పేదలు ఎదురుచూస్తున్న రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా తో పాటు ఎకరాకు 6000 రూపాయలు చొప్పున రెండు విడతలుగా రైతు భరోసా నేటినుంచి అందిస్తాం. అనుమానం లేకుండా ప్రతి అర్హత గల వారికి ఈ పథకాలని అందిస్తాం అని వారు ఈ కార్యక్రమంలో తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్దార్ నగర్ మార్కెట్ చైర్మన్ సురేందర్ రెడ్డి ,గుడిమల్కాపూర్ మార్కెట్ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్ , మండల స్పెషల్ ఆఫీసర్ విజయకుమార్ రెడ్డి , ఎంపీడీవో అపర్ణ , డి టి మధు, అగ్రికల్చర్ ఆఫీసర్ వెంకటేశం, డి ఈ, ఎం పి ఓ శ్రీనివాస్, పార్టీ నాయకులు, కార్యకర్తలు,గ్రామ ప్రజలు, పాల్గొన్నారు.

## వలిగొండ మాల మహానాడు ఆధ్వర్యంలో ఘనంగా గణతంత్ర దినోత్సవం

- మండల అధ్యక్షులు కూచి మల్ల,నాగేష్ .



వలిగొండ జనవరి 26 (ప్రజాక్షేత్రం)

మాల మహానాడు ఆధ్వర్యంలో భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని. ఆదివారం మండల మహానాడు సమతా సైనిక్ దళ్ ఆధ్వర్యంలో. మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర భారత జాతీయ మువ్వన్నెల జెండా మాల మహానాడు మండల అధ్యక్షులు కూచములనాగేష్ ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పెరమండ్ల యాదగిరి. సమత సైనిక్ దల్ జిల్లా అధ్యక్షులు గుజ్జుక మల్లన్న .జిల్లా సీని యర్ నాయకులు మామిళ్ళ రత్తయ్య. రాపోలు పవన్ కుమార్. మండల ఉపాధ్యక్షులు బుంగశేఖర్ .కార్యదర్శి కాష్మల్ల శేఖర్ .కట్ట దానయ్య. ముఖ్య అతిథులుగా ఏ ఎస్ సి ఎస్ చైర్మన్ సురకంటి వెంకటరెడ్డి. బీసీ సంఘం మండల అధ్యక్షులు సాయిని యాదగిరి. ఐటిపాముల ప్రభాకర్ .బుడగ జంగ నాయకులు. కళ్లెం ముత్తు. వెంకటేష్ .మహేష్ .ఇతరులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతల పరిరక్షణే ద్యేయంగా పనిచేయాలి

- పోలీసులకు దిశా నిర్దేశం చేసిన ఎస్పీ రావుల గిరిధర్.

వనపర్తి జనవరి 26 ప్రజాక్షేత్రం:



శాంతి భద్రతల పరిరక్షణే ధ్యేయంగా పోలీసులు పనిచేయాలని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల ను జిల్లా పోలీసు కార్యాలయం లో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఎగురవేసి పోలీసు గౌరవ వందనాన్ని స్వీక రించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పోలీసు ఉద్యోగం రావడం అదృష్టంగా భావించి ప్రజలకు నిస్వార్థ సేవలు అందించాలని సూచించా రు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అతిపెద్ద భారత రాజ్యాంగాన్ని రచించి దేశానికి దిశా నిర్దేశం చేశారని కొనియాడారు. ఎందరో త్యాగధనుల ఫలితంగా మనం ప్రతి ఏటా గణతంత్ర, స్వాతంత్ర వేడుకలను జరుపు కుంటున్నామని తెలిపారు. శాంతి భద్రతలు కాపాడటంలో తమ ప్రాణాల ను పణంగా పెట్టి ఎందరో వీర జవాన్లు ఉగ్రవాదులు తీవ్రవాదుల చేతుల్లో అమరులయ్యారని గుర్తు చేశారు. ఆ తర్వాత ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో జరిగిన గణతంత్ర వేడుకల్లో పాల్గొని ఉత్తమ సేవలు అందించిన 20 మంది పోలీసు అధికారులకు కలెక్టర్ ఆదర్శ్ సురభి, ఎమ్మెల్యే మెగా రెడ్డితో ఆయన వారికి జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమం లో సాయి దళ అదనపు ఎస్పి వీరారెడ్డి డిఎస్పి వెంకటేశ్వరరావు ఏవో సునందన సీఐ కృష్ణ రిజర్వు ఇన్స్పెక్టర్లు శ్రీనివాస కుమార్ అప్పల నాయుడు తదితరులు పాల్గొన్నారు.

### వనపర్తిలో ఇందిరమ్మ

# పథకాల జాతర

- పేదల కళ్లలో ఆనంద భాష్పాలు నింపడమే తమ ధ్యేయం.
- అర్హులకు నాలుగు గ్యారెంటీ పథకాల ప్రొసీడింగ్స్ పంపిణీ.
- ఎమ్మెల్యే మేఘారెడ్డి.



**వనపర్తి జనవరి 26 ప్రజాక్షేత్రం:**

వనపర్తి నియోజకవర్గంలో గణతంత్ర వేడుకల సాక్షిగా ఇందిరమ్మ పథకాల జాతర ప్రారంభమైంది. ప్రతి మండలంలోని ఒక గ్రామాన్ని పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి ఆదివారం లబ్ధిదారులకు ఎమ్మెల్యే మేఘారెడ్డి, కలెక్టర్ ఆదర్శ్ సురభి లు పాల్గొని ప్రారంభించారు. ఇల్లు లేని పేదలకు ఇళ్ల నిర్మాణానికి ఐదు లక్షలు, రేషన్ కార్డులు లేని నిరుపేదలకు రేషన్ కార్డు, భూమిలేని రైతు వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, సాగుకు ఆమోదయోగ్యమైన భూముల రైతులకు రైతు భరోసా పథకాల ప్రొసీడింగ్స్ లను వనపర్తి మండలం అప్పాయిపల్లి, గోపాల్పేట మండలం చెన్నూరు, ఏదుల మండలం చీర్కపల్లి, రేవల్లి మండలం తలుపునూరు, ఖిల్లా గణపురం మండలం సల్కలాపురం, పెద్దమందడి మండలం మంగంపల్లి, పెబ్బేరు మండలం ఈర్లదిన్నె, శ్రీరంగాపురం మండలం నాగసానిపల్లి గ్రామాల్లో లబ్ధి దారులకు అందించారు. అనంతరం ఎమ్మెల్యే మేఘారెడ్డి మాట్లాడుతూ ఏళ్ల తరబడి ఇల్లు లేని, రేషన్‌కార్డు లేని లబ్ధిదారులు ప్రొసీడింగ్స్ అందుకునే సమయంలో భావోద్వేగానికి లోను కావడంతో ఎమ్మెల్యే సైతం నిరుపేదల ఆశలకు అద్దం పట్టామని అభిలశించారు. లబ్ధిదారుల ఎంపికలు పార్టీలు పక్కనపెట్టి రాజకీయాలకు అతీతంగా ముందుకు సాగుతున్నామని గత ప్రభుత్వ హయాంలో 10 ఇల్లు కూడా మంజూరు చేయలేని స్థితిలో బిఆర్ ఎస్ పాలన సాగిందని దుయ్యబట్టారు. అసలైన అర్హతే ప్రామాణికంగా పేద ల అభ్యున్నతికి కాంగ్రెస్ కృషి చేస్తుందన్నారు. గతంలో వ్యవసాయ యోగ్యం కాని భూములకు సైతం రైతు భరోసా ఇచ్చి ప్రజాధనాన్ని కొల్ల గొట్టారని ఆక్షే పించారు. సొంతింటి కలను తీర్చే బాధ్యత కాంగ్రెస్ పక్షాన తాను భుజానికి ఎత్తుకొని ప్రజలందరి కళ్ళల్లో ఆనందం చూడడమే తన లక్ష్యమన్నారు. ప్రొసీడింగులు అందుకున్న లబ్ధిదారులు ప్రభుత్వ నిర్ణయాని కనుగుణంగా ముందుకు సాగి జీవిత కలను సాకారం చేసుకోవాలని సూచించారు.

## అంబేద్కర్ నూతన విగ్రహావిష్కరణ



**భీంగల్ జనవరి : 26(ప్రజాక్షేత్రం) :**

భీంగల్ మండలంలోనిసికింద్రాపూర్ పెద్దమ్మకాడి తాండా గ్రామంలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ నూతన విగ్రహావిష్కరణ కార్యక్రమంలో బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ పాల్గొని విగ్రహావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ ఆలోచనల మేరకు రాజ్యాంగం ప్రకారం తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజాపాలన నడుస్తుందని, పదేళ్ళ తర్వాత తెలంగాణ రాష్ట్రానికి నిజమైన స్వాతంత్ర్యం లభించిందన్నారు. సకలజనుల హితాన్ని కోరుతూ తెలంగాణలో ప్రగతి పథం వైపు ప్రజల ఆకాంక్షల మేరకు ప్రజాప్రభుత్వం నడుస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చేవెళ్ల మండలంలోని మడికట్టు గ్రామంలో జాతీయ జెండా ఆవిష్కరణ

**చేవెళ్ల, జవనరీ 26(ప్రజాక్షేత్రం):**



చేవెళ్ల మండలం మడికట్టు గ్రామంలో 76వ గణతం త్ర దినోత్సవాన్ని పురస్కరిం చుకోనీ ప్రాథ మిక పాఠ శాలో, జెండా పండుగ ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్య క్రమంలో భాగంగా ఉపాధ్యక్షుడు మోహన్ టీచర్ మాట్లాడుతూ దాతలు గ్రామస్తులు పాఠశాలకు రంగులు వేయించడం జరిగింది. ఇందులో పాల్గొన్నవారు. రామస్వామి బాల్రెడ్డి, కే మల్లేష్, ఆర్ శ్రీకాంత్ రెడ్డి, న్యాలట నాగేష్, నక్క నరేష్, డి, సునీత, డి, జస్వంత్, ఆర్, మాధవరెడ్డి, ఎనక తాళ కృష్ణ గౌడ్, ఆర్ సాయికిరణ్ రెడ్డి, పాఠశాలకు రంగులు వేసిన వారు అంబేద్కర్ యూత్ తరఫున, న్యాలట గణేష్, ఎన్ యాదయ్య, డి హరీష్, డి జనార్ధన్, ఎన్. ప్రకాష్, ఎన్ అనిల్, ఎన్ శ్రీధర్, ఉచితంగా రంగులు వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు తదితరులు,అభిమానులు పాల్గొన్నారు .....

## పరేడ్ మైదానంలో ఘనంగా నిర్వహించిన

# 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

- అలరించిన సాంస్కృతిక నృత్యాలు,శకటాల ప్రదర్శన

**నంద్యాల జనవరి 26 ప్రజాక్షేత్రం న్యూస్**

ఆదివారం ఉదయం నంద్యాల పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల పరేడ్ మైదానంలో 76వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి జాతీయ పతాకాన్ని ఎగురవేసి రాష్ట్రీయ సెల్యూట్ చేశారు. అనంతరం జిల్లా ఎస్పీ అదిరాజ్ సింగ్ రాణాతో కలిసి మైదానంలో పెరేడ్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా పెరేడ్ మైదానంలో వివిధ ప్లాటూన్లు మార్చ్ ఫాస్ట్ నిర్వహించాయి. ఎమ్మెల్సీ ఇసాక్ బాషా, జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్, మార్క్ఫెడ్ డైరెక్టర్ తులసిరెడ్డి, అన్ని శాఖల జిల్లాధికారులు, ఉద్యోగులు, పోలీసులు, వివిధ పాఠశాలలు, కళాశాలల విద్యార్థినీ విద్యార్థులు, ప్రజలు తదితరులు వేడుకలలో ఉత్సాహంగా పాల్గొన్నా రు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి జిల్లాభివృద్ధిపై గణతంత్ర సందేశమిస్తూ నంద్యాల జిల్లాలో జరిగిన స్వాతంత్ర్య ఉద్యమానికి ఘనచరిత్ర కలిగివుందన్నారు. ఈ ప్రాంతంలో రేనాటి సూర్యచంద్రులుగా ఖ్యాతి గడించి స్వాతంత్ర్య ఉద్యమంలో ప్రాణాలర్పిం చిన ఉయ్యాలవాడ నరసింహారెడ్డిని, కఠినమైన కరువులో ఈ ప్రాంత ప్రజలను ఆదుకున్న అన్నదాత బుడ్డా వెంగళరెడ్డిని మనం స్మరించు కోవాలన్నారు. ప్రజల సమస్యలను సత్వరం పరిష్కరించేందుకు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా 2024 జూన్ మాసం నుండి ఇప్పటివరకు ప్రజల నుండి వచ్చిన 8 వేల 216 అర్జీలలో 7 వేల106 సమస్యలను నాణ్యతగా పరిష్కరించామన్నారు. జిల్లా వ్యాప్తం గా 489 గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి 3 వేల 633 విజ్ఞప్తులను రైతుల నుండి స్వీకరించి ఇప్పటివరకు 1483 అర్జీలను పరిష్కరించామని కలెక్టర్ వివరించారు. గత 12 సంవత్సరాల నుండి నిషిద్ధ జాబితాలో వున్న వివాదాస్పద భూములను పరిష్కరించి 547 మంది భూభాదితులకు చెందిన 96.66 ఎకరాల భూములను పంపి ణీ చేశామన్నారు. జిల్లాలోని అన్ని మున్సిపాల్టీల్లో ఆరు అన్నా క్యాంటీన్ల ను ప్రారంభించి 5 రూపాయలకే రుచికరమైన ఆహార పదార్థాలను అందిస్తున్నామన్నారు. రైతులందరూ ప్రకృతి వ్యవసాయాన్ని అను సరిం చాలన్నారు. 2024 రబీసీజన్ లో 1 లక్ష 75 వేల హెక్టార్ల సాధారణ పంటల సాగు విస్తీర్ణానికి గాను ఇప్పటివరకు 1 లక్ష 39 వేల హెక్టార్లలో రైతన్నలు వివిధ పంటలను సాగుచేశారన్నారు. ఈ రబీలో పంట రుణాల కింద 2 వేల 200 కోట్ల లక్ష్యానికి గాను ఇప్పటివరకు 81 వేల 600 మంది రైతులకు 1500 కోట్ల రూపాయల పంట రుణాలను బ్యాంకుల ద్వారా అందించడం జరిగిందన్నారు. వ్యవసా యంలో డ్రోన్ టెక్నాలజీని తీసుకొచ్చి జిల్లాలో 40 డ్రోన్ లను 50 శాతం సబ్సిడీపై రైతులకు అందజేసామని కలెక్టర్ వివరించారు. 400 హెక్టార్లలో ఆయిల్ ఫామ్ సాగుతో పాటు



నూతనపంటలైన డ్రాగన్ ఫ్రూట్, నేరేడు, ఉసిరి, అంజూర, జామ, అరటి నూతన వంగడాలను ప్రోత్సహించి పంటల విస్తీర్ణాన్ని పెంచేందుకు రైతులను ప్రోత్సహిస్తు న్నామన్నారు. జల వనరుల రాజధాని అయిన శ్రీశైలం ప్రాజెక్టు నుండి సాగునీటి కాలువల ద్వారా గత ఖరీఫ్ లో 5 లక్షల 30 వేల ఎకరాలకు సాగునీటిని అందించామన్నారు. ఈ రబీలో తెలుగు గంగ ప్రధాన కాలువ ద్వారా 84 వేల ఎకరాలు, ఎస్సార్బీసీ ద్వారా లక్ష ఎకరాలు, కేసీ కెనాల్ కింద 90 వేల ఎకరాలు, సిద్దాపురం లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా 11 వేల 150 ఎకరాలు, చిన్ననీటి చెరువుల ద్వారా 7 వేల 113 ఎకరాల ఆరుతడి పంటలకు వారబంధీ పద్ధతిన మార్చి నెలాఖరు వరకు సాగునీటిని అందించనున్నట్లు కలెక్టర్ వివరించారు. ఎన్టీఆర్ భరోసా ఫించన్ పథకం కింద జిల్లాలో 2 లక్షల 16 వేల 111 మందికి 91 కోట్ల 82 లక్షల రూపాయలను పంపిణీ చేసామన్నారు. మినీ గోకులాలు పథకం క్రింద 850 పశువుల షెడ్లకు గాను 276 మినీ గోకులాల షెడ్లను పూర్తి చేశామన్నారు. 2024-25 సంవత్సరానికి జిల్లాలోని 1959 ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లోని ఒక లక్షా 52 వేల మంది విద్యార్థులకు స్టూడెంట్ కిట్లను అందచేశామన్నారు. ఈ ఏడాది ఆర్ అండ్ బి శాఖ ద్వారా మిషన్ పాట్ హోల్ ఫ్రీ కింద 10 కోట్ల రూపాయలతో 429 కిలోమీటర్ల రహదారుల్లో గుంతలు పూడ్చే కార్యక్రమం పూర్తి చేసామన్నారు. పంచాయతీరాజ్ శాఖ ద్వారా పల్లెపండుగ పంచాయతీ వారోత్సవాలలో జిల్లా వ్యాప్తంగా 86 కోట్ల రూపాయలతో 1026 సిమెంట్ రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభించి ఇప్పటివరకు 72 కోట్ల రూపాయలతో 851 రహదారుల పనులు



పూర్తిచేసామన్నారు. దీపం-2 పథకం కింద 24 లక్షల రూపాయల సబ్సిడీతో 3 లక్షల 2 వేల మంది లబ్ధిదారులకు ఉచిత గ్యాస్ సిలిండర్ల ను పంపిణీ చేయడం జరిగిందన్నారు. జిల్లాలోని 101 సాక్షం అంగ న్వాడి కేంద్రాల్లోని పిల్లల ఎదుగుదలకు 12 రకాల ఫ్రీ స్కూల్ మెటీరి యల్‌ను పంపిణీ చేసామ న్నారు. జిల్లాలోని పుణ్యక్షేత్రాలన్నింటినీ 7 టూరిజం సర్క్యూట్లుగా విభ జించి క్షేత్రాల ప్రాశస్త్యం, వాటి మధ్య దూరం తదితర వివరాలతో సైనేజ్ బోర్డులను ఏర్పాటు చేసామన్నారు. ?ప్రకాశం బ్యారేజీ నుండి శ్రీశైలం వరకు సీప్లేన్ డెమో విధానాన్ని ఇటీవలే రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభించారన్నారు. అటవీ హక్కుల గుర్తింపు చట్టం కింద 7913 ఎకరాలను 915 మంది లబ్ధిదారులకు పట్టాలు జారీ చేసామని కలెక్టర్ తెలిపారు. ఆరోగ్యం ద్వారా అభివృద్ధి పరిశుభ్రత ద్వారా ప్రగతి" అనే నినాదంతో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని జిల్లాలో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్నామన్నారు. ఇక పై ప్రతి నెల మూడవ శనివారం నిర్వ హించే స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో ప్రజలందరూ భాగ స్వాము లై పర్యావరణ పరిరక్షణకు తోడ్పాటు నందించాలన్నారు .అనంతరం పాఠశాల విద్యార్థులు దేశభక్తిపై ప్రదర్శించిన సాంస్కృతిక నృత్యాలు అలరించాయి. సాంస్కృతిక కార్యక్రమాలలో మొదటి బహుమతి శాంతినికేతన్, రెండవ బహుమతి జెడ్పీహెచ్‌ఎస్ హైస్కూల్ బోడెమ్మ నూరు, మూడవ బహుమతి ఎల్కెఆర్ హైస్కూల్, శకటాలకు సంబం ధించి మొదటి బహుమతి ఏపీఎంఐపీ, హార్టికల్చర్, రెండవ బహుమతి స్త్రీ శిశు సంక్షేమ శాఖ, మూడో బహుమతి డిఆర్డిఏ, విద్యాశాఖ, ఎగ్జిబి షన్ స్టాళ్లకు సంబంధించి మొదటి బహుమతి హార్టికల్చర్, రెండవ బహుమతి స్త్రీ శిశు సంక్షేమ శాఖ, మూడవ బహుమతి డిఆర్డిఏ, డ్వామా అధికారులకు కలెక్టర్ బహుమతులు అందజేశారు. జిల్లా అభి వృద్ధిలో ఉత్తమ ప్రతిభ కనబరచిన పంచాయతీరాజ్, వ్యవసాయం, స్త్రీ శిశు సంక్షేమం, కలెక్టరేట్ రెవెన్యూ, వైద్య ఆరోగ్యం, గణాంక శాఖ, గ్రామ వార్డు సచివాలయాలు, టూరిజం శాఖలకు జిల్లా కలెక్టర్ రోలింగ్ షీల్డ్‌లను అందజేశారు. సమాచార పౌర సంబంధాలు, స్త్రీ శిశు సంక్షేమం, ఉద్యాన శాఖ, వ్యవసాయం, డిఆర్డిఏ, డ్వామా, వైద్యం ఆరోగ్యం, తదితర శాఖల ప్రదర్శించిన ఎగ్జిబిషన్ స్టాళ్లను కలెక్టర్, ఎస్పీ, జాయింట్ కలెక్టర్లు సందర్శించారు. అనంతరం జాతీయ గీతాలా పనతో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల కార్యక్రమాలు ముగిశాయి.

## రైతు, కార్మిక వ్యతిరేక మోడీ విధానాలను

# నిరసిస్తూ ట్రాక్టర్, వాహనాల భారీ ర్యాలీ

- అంబేద్కర్ భవన్ నుంచి కలెక్టర్ ఆఫీస్ వరకు సాగిన ర్యాలీ, ధర్నా.
- రైతు కార్మిక వ్యతిరేక విధానాలు విడనాడాలని డిమాండ్.




**కర్నూల్ : 26 జనవరి ప్రజాక్షేత్రం**

మోడీ కేంద్ర ప్రభుత్వం చేపట్టిన రైతు, కార్మికులకు వ్యతిరేకంగా చేపడుతున్న విధానాలపై రైతు కార్మిక సంఘాలు ఆగ్రహాన్ని వ్యక్తం చేశాయి. రిపబ్లిక్ డే పురస్కరించుకొని రైతు కార్మిక సంఘాలు దేశవ్యాప్త పిలుపులో భాగంగా కర్నూల్ నగరంలో అంబేద్కర్ భవన్ నుంచి కలెక్టర్ ఆఫీస్ వరకు ట్రాక్టర్, వాహనాల ర్యాలీని చేపట్టాయి. ఈ ర్యాలీ అనంతరం కలెక్టర్ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించాయి. రైతు సంఘాల నాయకులు ఏ కృష్ణ శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ధర్నాలో ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి రామకృష్ణ, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు డి. గౌస్ దేశాయ్, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.డి అంజిబాబు, ఏఐటిసి జిల్లా ప్రధాన కార్యదర్శి మునెప్ప, కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.డి ఆనంద్ బాబు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బి. నాగన్న రైతు స్వరాజ్య వేదిక జిల్లా కన్వీనర్ పోతుల శేఖర్ రైతు కూలీ సంఘం నాయకులు వెంకటేశ్వర్లు, వెంకటస్వామి చేతివృత్తుదారుల సంఘం జిల్లా కన్వీనర్ గురు శేఖర్ పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా జి రామకృష్ణ మాట్లాడుతూ దేశంలో కేంద్ర ప్రభుత్వం ఏడాదిపాట సాగిన రైతు ఉద్యమం సందర్భంగా రైతులు పండించిన పంటకు మద్దతు ధర రైతు రుణాలు మాఫీ, మోటార్లకు మీటర్లు రద్దు వంటి హామీని నిలబెట్టుకోవడంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం తీవ్రంగా విఫలం చెందిందని ఆవేదన వ్యక్తం చేశారు రైతులు అతివృష్టి అనావృష్టి వల్ల తీవ్రంగా దెబ్బతిన్నారని వారి ప్రయోజనాల కోసం కాకుండా బడా పెట్టుబడిదారులు, కార్పొరేట్ శక్తుల కోసం మోడీ పని చేస్తున్నారని విమర్శించారు ఇప్పటికైనా రైతులకు ఇచ్చిన హామీలను రైతులు పండించిన పంటల గిట్టుబాటు ధర అమలు చేయడం రైతులపై ఉన్న అన్ని రకాల అప్పులు మాఫీ చేయడం రైతు వ్యతిరేక వ్యవసాయ చట్టాల ఉద్యమం విరవించుకున్న సందర్భంగా ఇచ్చిన హామీలను, సందర్భంగా 750 మంది (రైతులు )అమరులకు ఎక్స్గ్రేషియా ఇవ్వాలని, లకింపూర్ కేర్ ఘటనలో నలుగురు రైతులు మరణానికి కారణమైన నాటి హెూంశాఖ సహాయ మంత్రి కుమారుడు అసిస్ మిశ్రాను కఠినంగా శిక్షించాలని,



వ్యవసాయ మార్కెట్లను నిర్వీర్యం చేసే విధానాలను మానుకోవాలని డిమాండ్ చేశారు వ్యవసాయ చట్టాలు ఉపసంహరించుకున్నప్పటికీ మరల దానిని దొడ్డిదారిన తీసుకొచ్చేటువంటి చర్యలను మానుకోవాలని డిమాండ్ చేశారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి అంజిబాబు మాట్లాడుతూ స్వతంత్రం రాకముందు నుండి కార్మికులు అనేక రూపాల్లో పోరాడి సాధించుకున్న అనేక చట్టాలను నరేంద్ర మోడీ ప్రభుత్వం రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ లను తీసుకొచ్చి కార్మికులను వెట్టిచాకిరి చేయించి కార్పోరేట్ వ్యక్తులకు మేలు చేకూర్చే విధంగా చర్యలు చేపడుతున్నారని విమర్శించారు ఇప్పటికైనా మేలుకొని నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని లేదంటే కార్మికుల ఆగ్రహానికి గురికాక తప్పదని అన్నారు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గౌస్ దేశాయ్ మాట్లాడుతూ దేశంలోనే అత్యంత వెనకబడ్డ రాయలసీ ను విస్మరించి రాయలసీమకు ద్రోహం చేస్తున్నారని విమర్శించారు ఇప్పటికైనా నరేంద్ర మోడీ ప్రభుత్వం రాయలసీమలో సాగునీటి ప్రాజెక్టులులను పూర్తిచేసి రాయలసీమను కరువు బారి నుండి శాశ్వతంగా కాపాడాలని డిమాండ్ చేశారు ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మునెప్ప మాట్లాడుతూ దేశంలో ప్రభుత్వ రంగ సంస్థలను ఏర్పాటు చేసి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించకుండా నిర్లక్ష్యానికి గురి చేస్తున్నారని దేశంలో ఆదానీ అంబానీలకు ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా అమ్మేసి దేశాన్ని భ్రష్టు పట్టిస్తున్నాడని విమర్శించారు ఇప్పటికైనా ప్రభుత్వ రంగ సంస్థలను బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి యం డి అంజి బాబు మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దళితులకు మైనారిటీలపై దాడులు దౌర్జన్యాలు విపరీతంగా పెరిగిపోయాయని వాటిని నివారించడంలో మోడీ ప్రభుత్వం తీవ్రంగా విఫలం చెందిందని విమర్శించారు ఇప్పటికైనా కులాలు మతాల పేరుతో రాజకీయాలు చేయడం మానుకొని దేశాన్ని అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బి నాగన్న మాట్లాడుతూ దేశంలో నూటికి 50 శాతం పైనే వ్యవసాయ పనులపై ఆధారపడి జీవిస్తున్న వ్యవసాయ కార్మికులు ఉన్నారని వారికోసం నరేంద్ర మోడీ ప్రభుత్వం ఎటువంటి చట్టాలు తేలేదని గతంలో వామపక్షాలు ప్రజా సంఘాల పోరాటాల ఫలితంగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం 2006లో ప్రారంభమైందని ప్రారంభించిన రోజు 60 వేల కోట్ల రూపాయల కేటాయించారని ఇప్పటికి 19 సంవత్సరాలైనా పెరిగిన ధరలకు అనుగుణంగా బడ్జెట్ను పెంచకుండా అదే నిధులను కొనసాగిస్తున్నారని విమర్శించారు ఇప్పటికైనా 200 రోజులు పనులు 600 రూపాయలు వెతనం ఇచ్చి రాబోయే బడ్జెట్లో లక్ష కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఏఐటీసీ నగర కార్యదర్శి చంద్రశేఖర్ డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రాఘవేంద్ర నగేష్, ఎస్ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి అబ్దుల్లా రైతు కార్మిక సంఘం నాయకులు గోపాల్ మహిళా సంఘం నాయకులు రబియా సిఐటియు నాయకులు విజయ్ మై మధు ప్రభాకర్ నరసింహులు రాజశేఖర్ సాయిబాబా వెంకటేశ్వర్లు వి. సిఐటియు కర్నూలు మండల కార్యదర్శి హుస్సేనయ్య రైతు సంఘం నాయకులు జి ఆంజనేయులు యువజన సంఘం నాయకులు సురేష ప్రకాష్, హరి అంజి రాము రైతు నాయకులు రంగస్వామి బుగ్గ రాముడు నాయకులు సుధాకర్ మధు మధుసూదన్ రామకృష్ణ దస్తగిరి షాజహాన్ తదితరులు పాల్గొన్నారు